నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
22 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



## తెదేపాలోకి 100 మంది చేరికలు

త్రోవగుంటలో వైసిపిని వీడిన నాయకులు, కార్యకర్తలు

పార్టీలోకి ఆహ్వానించిన దామచర్ల, మాగుంట, షేక్ రియాజ్‌లు

7 లో...

## దర్శి తెదేపా క్యాడర్‌లో జోష్

రోజురోజుకు పెరుగుతున్న చేరికలు

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



7 లో...



## మెజార్టీపై దృష్టి పెట్టండి: చంద్రబాబు

ఉమ్మడి ప్రకాశం 12 మంది అభ్యర్థులకు బిఫామ్స్ అందజేత

బిఫామ్స్ అందుకున్న ఒంగోలు, నెల్లూరు, బాపట్ల ఎంపి అభ్యర్థులు

ఎక్కడా అవకాశం ఇవ్వొద్దని అభ్యర్థులకు సూచన

టిడిపి ప్రభుత్వంలో జరిగే సంక్షేమం, అభివృద్ధిని తెలియజేయండి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం

12 లో...




## వివాహ వేడుకలో తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం గూడవల్లి కళ్యాణ మండపం లో శనివారం రాత్రి జరిగిన మాజీ సైనికుడు తాడి వాక రుక్మదరరావు కుమారుడు చిత్తరంజన్, రమ్యశ్రీ ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, రేపల్లె అసోసియేషన్ అధ్యక్షులు మహబూబ్ శుభాని బేగ్, నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్, చెరుకుపల్లి అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు, చందోలు అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆయుబ్. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, కృష్ణా రావు, డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్, సుబ్రహ్మణ్యం, బాలాజీ, షేక్ చాంద్, ఎమినేని సురేంద్ర మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో అనగాని ఎన్నికల ప్రచారం ప్రారంభం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మండలంలోని కనగాల గ్రామం నుండి ప్రారంభమై ఆరేపల్లి, తూర్పు పాలెం గ్రామంతో ముగుస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, కేసన రామకృష్ణ గౌడ్ తెలిపారు. కావున తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ ఎన్నికల ప్రచారం లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ నామినేషన్ ను జయప్రదం చేయండి



రేపల్లె, మేజర్‌న్యూస్: సంక్షేమ రథసారధి అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సారధ్యంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గణేష్ నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పేటేరు వైసిపి ఇన్చార్జ్ కనపర్తి రవికిరణ్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ నామినేషన్ కార్యక్రమానికి పేటేరు పంచాయతీ నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొంటారని చెప్పారు. సుమారు 200 మంది కార్యకర్తలు 100 బైకులు, ఆటోలు ట్రాక్టర్లతో ఉదయం 8:30 గంటలకు ర్యాలీగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు కార్యాలయంకు చేరుకుంటారని చెప్పారు. అక్కడనుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అశేష జన సమూహంతో డాక్టర్ గణేష్ కు మద్దతుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని నామినేషన్ ప్రక్రియనును విజయవంతం చేస్తామని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పేటేరు పంచాయతీలో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నా నామినేషన్ దాఖలకు వచ్చిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రథం బజార్ లోని కోన ఛాంబర్స్ నందు నిర్వహించిన పత్రికా సమావేశంలో కోనార్ధి మాట్లాడుతూ మొన్న జరిగిన నామినేషన్ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్ ను ఆశీర్వదిస్తూ మా వెంట నాలుగు అడుగులు నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు కోన రఘుపతి. ప్రజలకు వైఎస్ఆర్సిపి పట్ల జగన్మోహన్ రెడ్డి నాయకత్వం పట్ల ఏ రకమైనటువంటి స్పందన ఉందో ర్యాలీ ద్వారా అర్థమయ్యే ఉంటుంది. జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి భోం చేసుకుంటూ అంతటి మండుటెండలో కూడా లెక్కచేయకుండా ఆధ్యాంతం మా వెంటనే నడిచిన వారి రుణం తీర్చుకోవాలి అంటూ మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి రెడ్డికి ఇదొక నిదర్శనమని ఈ రోజున జరిగే ఎటువంటి పోటీ జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబుకి మధ్యనని ఒక నమ్మకానికి ఒక అపనమ్మకానికి పోటీ అని నమ్మకానికి ప్రతినిధిగా జగన్మోహన్ రెడ్డి అని అపనామకానికి ప్రతినిధిగా చంద్రబాబు నాయుడు చూస్తున్నటువంటి పరిస్థితి మనం చూసాం. మాట ఇస్తే తప్పదని జగన్ మోహన్ రెడ్డిని ప్రజలందరూ కూడా 1000 నోళ్ళతో పొగడటం మనం చూశాం. అదే చంద్రబాబు నాయుడు ఏమి చెప్పినా అవి ఉత్తిత్తి మాటలే ఏమి చేసేది ఉండదు సూపర్ 6,7 అన్న ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఒక బైబిల్ ఒక కురాన్ ఒక భగవద్గీత సమానంగా గత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విడుదల చేసిన మేనిఫెస్టోకు ప్రజలు నమ్మి ఎన్నుకోవడం జరిగిందని ఈ సాధారణ ఎన్నికల్లో కూడా మేనిఫెస్టో అదే విధంగా ఉండబోతుందని ఉగాదికే విడుదల చేయాలని కొన్ని అనివార్య కారణాలవల్ల విడుదల చేయలేదని మరో రెండు రోజుల్లో విడుదల చేస్తామని అన్నారు కోన రఘుపతి. నేను నామినేషన్ వేస్తున్నానని ప్రకటించడంతో బాపట్ల నియోజకవర్గం నుండి మారుమూల గ్రామ ప్రజలు సైతం స్వచ్ఛందంగా 25 వేలు నుండి 30 వేల వరకు హాజరై నాతోపాటు నాలుగు అడుగులు వేశారని ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు తెలిపారు. అదే తెలుగుదేశం పార్టీ వాళ్ళు అయితే మనిషికి 700 800 ఇచ్చి జన సమీకరణ చేసుకుంటారని అలాంటి పరిస్థితి వైఎస్సార్సీపీలో లేదని, మా పార్టీలో బడుగు బలహీనవర్గాలు, బి సి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ ప్రజలే మా బలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేధో మదన చర్చ పత్రం ఆవిష్కరించిన జన విజ్ఞాన వేదిక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఊరూరా జన విజ్ఞానం, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, బాపట్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రజా సంఘాల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో బాపట్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మేధో మదన చర్చా పత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి వీరబ్రహ్మం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమని మంచి ప్రభుత్వ ఎన్నుకోవాలని కోరారు. ఊరురా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సామాజిక శాస్త్రాలు, రాజనీతి శాస్త్రం అధ్యయనం అవసరమని అన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరిరక్షణ సామాజిక శాస్త్రాలు ప్రమాదంలో ఉందని దిగజారి పోతున్న రాజకీయ నైతిక విలువలు కోల్పోతున్న నేటి రాజకీయ వ్యవస్థకు శస్త్ర చికిత్స చేయాలని వెంకటేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం కీలకమైందని త్వరలో జరగనున్న ప్రజాస్వామ్యానికి పంచ ప్రమాదాలైన ధనం ,కులం, మతం, మద్యం,నేరస్థ రాజకీయాలపై చర్చ జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు జీవీ సుబ్రహ్మణ్యం, కోట సుబ్బారావు, జి ఎల్ వెంకట్రావు, ఆర్ ఎన్ వర్మ ఎన్ఎస్ గుప్తా, పి .నీలా కోటేశ్వరావు వి రాధాకృష్ణ మూర్తి, జెట్టి జోసెఫ్, అబ్దుల్ మునాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సరైన న్యాయం తెలుగుదేశం పార్టీతోనే:ఉప్పాల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తేనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు అన్నారు. ఆదివారం మండలంలోని గుళ్ల పల్లి గ్రామంలో జరిగిన శంఖారావం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉంటున్నాం అని చెప్పుకునే నాయకులకు సైతం సవాల్ విసిరి, నియోజకవర్గానికి అభివృద్ధి ని పరిచయం చేసిన,2014,2019 సంవత్సరాలలో వేలకోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అని ఆయన తెలిపారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది ఒక్క గ్రామంలో కూడా అభివృద్ధి పనులు చేయలేదు, వైసీపీలోకి ఇప్పుడు వచ్చిన కొత్త నాయకులు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను విమర్శిస్తున్నారు. వైసిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తప్ప వేరే వర్గాలకు అందలేదు ఆయన అన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు సైకిల్ గుర్తుకే ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, జనసేన నాయకులు కాజా నాగేశ్వరరావు, బిజెపి నాయకులు కృష్ణ ప్రసాద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బట్టు సుధాకర్, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, బీసీ సెల్ అధికార ప్రతినిధి కందుల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, పేరం శంకర బాబు, వీరంకి వెంకట శివ, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చారు: ఉప్పాల సాంబశివరావు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి అప్పులు కుప్పగా మార్చి, ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు అన్నారు. రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని గుళ్ల పల్లి గ్రామంలో మూడవరోజు ఉప్పాల సాంబశివరావు ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ దౌర్జన్యం, అవినీతి, అక్రమాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలన ఈ ఐదు సంవత్సరాలు సాగింది. ఎక్కడ చూసినా మద్యం మాఫియా, ఇసుక మాఫియా, మట్టి మాఫియా తో వైసిపి నాయకులు చెలరేగిపోతున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులు అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో వైసిపి విఫలమైంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణయ్య, మండల జనసేన పార్టీ అధ్యక్షులుదూళ్ళ సురేష్, ఉపాధ్యక్షులు పృథ్వి, బిజెపి నాయకులు కందుల చంద్రమౌళి, కృష్ణ ప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, క్లస్టర్ ఇన్చార్జులు ఎం ఆర్ కే మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, కాటూరి నాగేశ్వరరావు, బట్టు సుధాకర్, నాగుల నరేంద్ర, కాటూరి తిరుపతిరావు, వంగర చక్రవర్తి, మొన్న, షేక్ బాజీ, ప్రేమ్ చందు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఆకురాతి సుబ్రమణ్యం, వంగర శ్రీనివాసరావు, బూరుగడ్డ మహేష్, బడుగు మహేష్, తాత సీతయ్య, మోర్ల సీతారామయ్య గౌడ్, సొంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీ ఫామ్ అందుకున్న నక్కా ఆనందబాబు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నక్కా ఆనంద బాబు ఆదివారం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ద్వారా పార్టీ బీ ఫామ్ అందుకున్నారు.పార్టీ కేంద్ర కార్యాలయంలో బి ఫామ్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వేమూరు నియోజకవర్గం నుంచి నాలుగో పర్యాయం ఎన్నికల బరిలో దిగినున్న ఆనందబాబుకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బీ ఫామ్ అందజేశారు.నక్కా ఆనంద బాబు సోమవారం వేమూరులోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారని పార్టీ కార్యాలయ వర్గాలు తెలియజేశారు.

## నిజాయితీపరులను ఎన్నుకోండి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రజల పక్షంగా పనిచేసే నిజాయితీ పరులను ఎన్నుకోవాలని జై భారత్ పార్టీ అభ్యర్థి దూరు భాగ్యరాజ్ తెలియజేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వేమూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు,22వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు జై భారత్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నానన్నారు.నిజాయితీతో ఏర్పడిన పార్టీ జై భారత్ పార్టీ అని ప్రజల పక్షంగా పనిచేసేందుకే ఎన్నికల పోరాటంలో అభ్యర్థులుగా దిగుతున్నామన్నారు. ప్రజలు ఆత్మ విశ్వాసంతో ఆలోచించి జై భారత్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నామినేషన్ కార్యక్రమానికి పార్టీ నాయకులు అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు.





# దామచర్ల, మాగుంటను అఖండ మెజార్టీతో గెలిపించండి

**చింతాయగారిపాలెం, పెద్ద దేవరంపాడులో దామచర్ల, మాగుంట కుటుంబ సభ్యులు ప్రచారం**

ఒంగోలు, మేజర్‌న్యూస్:
ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఒంగోలు మండలంలోని చింతాయగారి పాలెం, పెద్ద దేవరంపాడు గ్రామంలో మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో దామచర్ల జనార్ధన్ సతీమణి దామచర్ల నాగ సత్యలతమ్మ, కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి, మాగుంట శ్రీనివాసులురెడ్డి కోడలు మాగుంట చందన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ







**ఆర్మడ్ రిజర్వు పోలీసు సిబ్బందికి భద్రతపై డ్రిల్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కొనేలా సంసిద్ధంగా ఉండాలని ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ సూచించారు. త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయ స్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా ఎస్పీ ఆదేశాలతో ఆర్మడ్ రిజర్వు పోలీస్ సిబ్బందికి ఆదివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 'మాబ్ ఆపరేషన్ డ్రిల్, లాఠీ డ్రిల్, స్మోక్ గన్ ఫైరింగ్ డ్రిల్, స్ట్రక్చర్ డ్రిల్, టియర్ గ్యాస్ ఫైరింగ్ ప్రాక్టీస్, వీఐపీ భద్రతలో కీలకంగా వ్యవహరించే రోప్ పార్టీ డ్రిల్‌ను నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరి మూకలను అణచి వేసేందుకు ఇలాంటి డ్రిల్స్ ఎంతో దోహదపడతాయని, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి, ఆందోళనల సమయాల్లో అల్లరి మూకలను ఎలా చెదరగొట్టాలి, సమస్యను అదుపులోనికి తీసుకువచ్చి ఎలా సద్దుమణిగేలా చేయాలి, అల్లరిమూకలను నివారించేందుకు ఏ విధమైన సమయస్ఫూర్తి, సంయమనం పాటించాలి తదితర అంశాలపై మాబ్ ఆపరేషన్ డ్రిల్స్ ద్వారా పోలీసు సిబ్బందికి మెలకువలను తెలియజేశారు.

అంతేకాకుండా ప్రతికూల పరిస్థితుల్లో స్టోన్ గాడ్, హెల్మెట్, లాఠీ, మైక్, టియర్ గ్యాస్ ఆయుధం మొదలైన ఇతర పరికరాలను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలి, లాఠీఛార్జ్ ఏ సమ యంలో చేయాలి, స్మోక్ గన్, భాష్పవాయువు ప్రయోగాలను ఏలాంటి సందర్భాల్లో అను సరించాలనే విషయాలపై పూర్తి అవగాహన కల్పించారు. టియర్ గాస్ ఫైరింగ్ ప్రాక్టీస్ లో భాగంగా ఒక టియర్ గ్యాస్ షెల్‌ను కూడా గ్రౌండ్ నందు ఫైర్ చేసి సిబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా విఐపి బందోబస్తు డ్యూటీలో కీలకపాత్ర పోషించేట టువంటి రోప్ పార్టీలను 3 లేయర్స్ గా విభజించి ప్రాక్టీస్ చేసి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించి అన్ని విషయాలపై ఈ డ్రిల్స్ లో పోలీస్ సిబ్బందికి వివరించారు. అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఒక పోలీసు నిష్ణాతులు కావా లని, ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి సమస్య, అవాంఛనీయ సంఘటనలు తలెత్తిన ఎదు ర్కొనేలా సంసిద్ధంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామి రెడ్డి, ఆర్.ఎస్.ఐ, ఏఆర్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈదుమూడిలో ఉచిత వైద్య శిబిరం



నాగులుప్పపాడు, మేజర్‌న్యూస్ :
మండలంలోని ఈదుమూడిగ్రామంలో మనం-మనఊరు-మన-ఈదుమూడి సేవాసంస్థ వ్యవస్థాపకులు కావూరి వాసు ఆద్వర్యంలో ప్రతినెల ఆరోగ్య సిరి లో భాగంగా ఒంగోలు శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు ఈసందర్బంగా 127మందికీ బిపి షుగర్ ,ఇసిజి, రక్తపరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు ఈసందర్బంగా వ్యవస్థాపకులు వాసు మాట్లాడుతూ గ్రామీణప్రాంతంలో పేదలకు సరైన వైద్యం అందని నేపద్యంలో మాసంస్థద్వార ప్రతినెల వైద్యశిభిరం నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నామన్నారు అదేవిదంగా గ్రామంలో అనేకసేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో పచ్చదనం ఉట్టేపడేలా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సరియు, ధీరజ్, పల్లవ్, సంస్థ సభ్యులు మేడా బ్రహ్మయ్య, ఉప్పల వెంకట్రామయ్య, ప్రసాదు, కుర్రా వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందాం

**- 50వ డివిజన్‌లో బాలినేని ఎన్నికల ప్రచారం -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 50వ డివిజన్‌లో మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి మన ఒంగోలు మన వాసన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని నాయకులు కార్యకర్తలు వాసన్న అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసన్న ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఇప్పుడు వారికి డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగవలసిన పని గురించి తెలుసుకొని, వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు. గ్రామ సచివాలయం వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఒంగోలులో ఐదేళ్లు ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు.

ఎన్నో అడ్డంకులు ఎదురైనా టిడిపి నేతలు ఎన్నో కుట్రలు పన్నినా నగరంలో 25 వేల ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. 2024లో గెలిచిన తర్వాత 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని భరోసా కల్పించారు. రానున్న ఎలక్షన్‌లో మరొకసారి టిడిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి నవరత్న పథకాలను గురించి వివరిస్తూ అలాగే సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వాసన్న అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపికి అండగా నిలవండి

**సైకిల్ గుర్తుకు ఓటేయ్యాలి, సైకోను ఇంటికి పంపించాలి**

**12వ డివిజన్‌లో దామచర్ల, రియాజ్ ఎన్నికల ప్రచారం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 12వ డివిజన్ పరిధిలోని మరాఠిపాలెంలో ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌తో కలిసి ఇంటింటా పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి కూటమి విజయం ఎంత అవసరమో అర్థం అయ్యేలా వివరించారు.చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కొఠారి నాగేశ్వరావు, షేక్ కపిల్ బాషా, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మాధన్, డివిజన్ అధ్యక్షులు కాకా శ్రీను, కార్పొరేటర్ అంబూరి శ్రీను, నండూరి చంద్ర, షేక్ సిద్దిక్, షేక్ జాఖిర్,బొల్లినేని వాసు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 23 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ :ఈనెల 23 నుండి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉప్పుగుండూరు గ్రామంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ క్రీడా ప్రాంగణంలో అడ్వాన్సుడ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఎస్ఎ) ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి 30,116 రెండవ బహుమతి 20,116 మూడవ బహుమతి 15,116, నాలుగో బహుమతి 10,116 అందించటం జరుగుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అందించడం జరుగుతుందన్నారు. క్రికెట్ పోటీలను ఒంగోలు రూరల్ సీఐ టీఎక్స్ అజయ్ కుమార్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పూర్తి వివరాలకు 7893 591227, 8919 431891 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## వేమూరులో జరిగే నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు సోమ వారం వేమూరు లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాల యంలో నామినేషన్ దాఖలు చేయనున్నారని భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం తెలి పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమూరులోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద నుండి నియోజకవర్గ తెలుగు దేశం,జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు అందరూ ర్యాలీగా రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్ళనున్నారన్నారు.ఈ నేపథ్య ంలో ఉదయం ఎనిమిది గంటలకు మండల పరిధి లోని కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమా నులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లే విధంగా రావా లని వారు కోరారు.ఈ సమావేశంలోరాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు,మాజీ మండల పార్టీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, భట్టిప్రో లు మండల ప్రజా పరిషత్ మాజీ వైస్ ఎంపీపీలు యడ్ల జయశీలరావు,కనపర్తి సుందరరావు,మండల ఎస్సీ సెల్ నాయకులు జగం శ్యాంసన్,మైనార్టీ నాయకులు ఇబ్ర హీం బేగ్(బుజ్జి) తదితరులు ఉన్నారు.

## ఆనందబాబు నామినేషన్ కు జనసేన శ్రేణులు తరలి రావాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబా బు సోమవారం వేమూరులో రిట ర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయను న్నార ని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరవుతు అనురాధ బ్రహ్మం ఆదివారం తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో ఆమె మాట్లాడు తూ వేమూరు లోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనం తరం నియోజ కవర్గ తెలుగుదే శం,జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు అందరూ ర్యాలీగా రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్ళనున్నా రన్నా రు. ఈ నేపథ్యంలో ఉదయం గం 9 లకు నియోజకవర్గ పరిధిలోని జనసేన నేతలు నాయ కులు కార్యకర్తలు అభిమానులు కూటమి పార్టీల నాయ కులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో వేమూరు తరలి రావాలని ఆమె కోరారు.

## భారీ మెజార్టీతో ఉగ్రను గెలిపించండి

### - ఇంద్రభూపాల్ రెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్ పురం గ్రామంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి డా.ముక్కు ఉగ్ర న రసింహ రెడ్డి గెలుపే లక్ష్యంగా గ్రామంలో ప్రతి గడప గడపకి వెళ్లి టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చంద్ర బాబు నాయుడు అమలు చేసే సంక్షేమ పథకాలు- ఇక్కడ స్థానికంగా ఉగ్ర చేసే అభివృద్ధి గురించి చెప్పు, వచ్చే మే నెల 13వ తేదీ న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి మన అసెంబ్లీ అభ్యర్థి డా ఉగ్ర, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఇరువురుని కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలు అభ్యర్థించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు దేవిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మరపగుంట్ల మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీనివాసులు, మండల టీడీపీ నాయకులు ఆవుల మాల కొండారెడ్డి, కర్ణాటి వెంకటేశ్వర్లు రెడ్డి, అక్కి రాజేంద్ర రెడ్డి ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కొండూ శ్రీనివాసులు రెడ్డి, మాజీ డీలర్ తమ్మినేని పెద్దిరెడ్డి, రమణారెడ్డి, మౌలానా అజాద్, సిద్దు హుస్సేన్, కేలం చంద్ర పాల్గొన్నారు.

# చాకిచర్లలో సైకిల్ జోరు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల పంచాయతీలోని ఎస్టీ కాలనీ (పడమర సంఘం) మొ త్తం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచింది. రాబో యే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావుకు సపోర్ట్ చేయా లని కాలనీవాసు లందరూ తీర్మానించుకున్నారు. కందుకూరు టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వ రరావు సతీమణి సౌజన్య సమక్షంలో వీరందరూ తెలు గుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఎస్టీ కాలనీ నుంచి మానికల వెంకయ్య, రవి, రమేష్, రఘురా మయ్య, వెంకటేశ్వర్లు, పెదసుబ్బారావు, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, అనిల్, సురేష్, మాల్యాద్రి, సింహాద్రి, మురళి, నరేంద్ర, హరిబాబు, తిరుమల, సుబ్బమ్మ, తలపల కృష్ణ, కొమరగిరి హరిబాబు, సుబ్బరాయుడు, కల్లూరి శ్రీను, చేవూరి సుబ్బారావు, ఏడుంబాకుల కృష్ణ, ఇందుకూరి నాగరాజు, ఎల్లంపల్లి వంశీ, పామూరి విజ య్, ఎంపులూరి హరి బాబు,కత్తి పుష్పమ్మ, నెల్లూరి సరోజనమ్మ, ఇండ్ల తిరుమల, బాపట్ల దత్తాత్రేయ, చిలకపాటి శ్రీను, పాములపాటి శ్రీనివాసులు పార్టీలో చేరారు. అలాగే సుబ్బరాయుడు సత్రం నుంచి తాటి అభిజిత్,గుత్తా బాలకోటేశ్వరరావు, మలిశెట్టి బాల కోటయ్య, నిమ్మల సుధాకర్, చొక్కరాతి బాలకృష్ణ, సాయి, పాములపాటి వెంకటేశ్వర్లు, మునగపాటి నాని, బావన సుబ్బారావు, కొప్పోలు రమణయ్య పార్టీలో చేరా రు. గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నాయకులు ఎందేటి శ్రీను, చాతల భాస్కర్, సుదర్శి సాంబయ్య, పరమాల వెంకటేశ్వర్లు, రామకృష్ణయ్య ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రవి, సుబ్బారావు, మిరియం భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బుర్రా తనయుడు వెంకట సాయి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తనయుడు బుర్రా వెంకట సాయి ఉలవపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చేవూరి అరుణ, మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, జె.సి.యస్ మండల కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, మండల మాజీ అధ్యక్షుడు వెలిచెర్ల చంద్రశేఖర్, సర్పంచ్ నాగమణి, పట్టణ అధ్యక్షుడు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి కోటు కోటిలింగం, హాస్పటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన శ్రీ సరస్వతి విద్యార్థులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీల్లో తాళ్లూరు శ్రీ సరస్వతి హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపరచడం జరిగింది. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈ నెల 16 నుండి 18 వరకు జరిగిన ఇండియన్ 7-ఎ సైడు ఫుట్ బాల్ నేషనల్ ఛాంపి యన్ షిప్ పోటీల్లో తాళ్లూరు శ్రీ సరస్వతి హై స్కూల్ విద్యార్థులు చైతన్య, మధుమోహన్, రామాంజనేయులు, అభిలాష్, నాగరాజు, మనోహర్, శ్రీనాథ్ పాల్గొనడం జరి గింది. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు చైతన్యను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరి గింది. మేలో నేపాల్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో చైత న్య పాల్గొన్నట్లు శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఏ.వి. రమణారెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి జాతీ య స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల చైర్మన్ రమ ణారెడ్డి, హెచ్.ఎం.శ్రీరామ మూర్తి, పిఈటి బిజ్జం వికాస్, విద్యా ర్థులను అభినందించడం జరిగింది.

## వైభవంగా గ్రామదేవతల గ్రామోత్సవం, పొంగళ్ళు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో అంకాలమ్మ పోలేరమ్మ గ్రామదేవతల ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి అంకాలమ్మ పోలేరమ్మ అమ్మవార్ల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టరు మీద పీఠంపై పూలమాలలు వేపతోరణాలు నిమ్మకాయల దండలతో అలంకరణ చేశారు. అనంతరం దేవస్థానంలో అంకాలమ్మ పోలేరమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పీఠంపై ప్రతిష్ఠించి అనంతరం పూజలు నిర్వహించి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళతాళాలు తప్పెట్లు బాణసంచా పేలు ళ్లతో గ్రామస్థులు పెద్దలు యువకులు మహిళలు డిజె సౌండ్స్ కేరింతలు డ్యాన్సులు వేస్తూ గ్రామంలో అంకాలమ్మ పోలేరమ్మ అమ్మవార్లను గ్రామంలో ఊరేగింపు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ పెద్దలు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి జగన్: ఎంపీ నందిగం సురేష్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని బాపట్ల పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం మండలంలోని వరహాపురం గ్రామంలో ఎమ్మె ల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబుతో కలిసి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలపక్షంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తు న్నారని,దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల కోసం సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారనిగుర్తు చేశారు.పేదలకు సంక్షే మ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులుగా తాను,వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా వరికూటి అశోక్ బాబు పోటీ చేస్తు న్నామని తమను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచారంలో ఎంపీపీ యల్లమాటి మోహనరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ గాజుల మోహన్,దాది సుబ్బారావు,దాసరి ముత్తయ్య, చందోలు డేవిడ్ విజయకుమార్,మండల పార్టీ అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు,దున్నమేరేష్ బాబు, మాజీ జడ్పీటీసీ విష్ణుమొలకల వెంకటేశ్వరరావు,సొసైటీ అధ్యక్షు లు గాజుల భాను ప్రకాష్,తాడికొండ శ్రీనుబాబు, యల్లమాటి మార్కు, పరిశుద్ధరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు చేతులు మీదుగా బాపట్ల నియోజకవర్గ టీడీపి,బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు తీసుకున్న బీఫార్మ్ కు, పిట్టలవాని పాలెం మండలం, అల్లూరు గ్రామం లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వేగేశన నరేంద్ర వర్మ కుటుంబ సమేతంగా పత్యేక పూజలు నిర్వహించరు.ఆలయ పూజారులు వేదమంత్రాలతో నరేంద్ర వర్మ కి ఆశీస్సులు అందించారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగా ంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమి ట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారికి దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో పంచా మృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని దేవతా మూర్తుల ఓను పట్టువస్త్రాలు పూలమా లలతో అలంకరణచేసి పూజలను నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం మహానైవేద్యం కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఎంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, కె.వెంకటరావు, పలువురు భక్తులు, అర్చకబృందం, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మం చౌదరిని పరామర్శించిన లలిత సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్. డి. ఎ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ దర్శి నియోజకవర్గం సమన్వయ కర్త నాదెండ్ల బ్రహ్మం చౌదరి రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డాడుఆయన లలిత్ సాగర్ పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దర్శి పరిశీలకునిగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ పరామర్శించారు ఒంగోలులో కిమ్స్‌లో చికిత్స పొందుతున్న బ్రహ్మం చౌదరిని లలిత్ సాగర్ ఆది వారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి వైద్యులతో మాట్లాడారు. బ్ర హ్మం చౌదరి త్వరగా కోలుకోవాలని ఆయనకు ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నా రు.

## స్వర్గస్తులైన అనువంశిక అర్చక స్వామి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు నందలి పలు దేవాలయాలలో అనువంశిక అర్చక స్వామి అయిన దండిబొట్ల కనక సుందర శర్మ శనివారం పరమపదించారు. ఈయన స్థానిక శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి(రథం) దేవస్థానం,శ్రీగంగా పార్వతీ సమేత విఠలేశ్వర స్వామి వారి దేవస్థానం,మరియు గ్రామ దేవత శ్రీ దండి పార్వతి అమ్మవారి దేవస్థానం లలో వారు సేవలందించారు. సదరు దేవాలయాల కార్యనిర్వహణాధికారి దీవి వెంకటప్పలాచార్యులు,అర్చక స్వామి కనక సుందరశర్మ పార్థివదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన దహన సంస్కారాలకు దేవస్థానం తరపున రూ 5 వేలు, కనక సుందర శర్మ కుటుంబ సభ్యులకు కార్యనిర్వహణాధికారి అందించారు. అదేవిధంగా గ్రామంలోని దేవాలయాల ట్రస్ట్ బోర్డు సభ్యులు,గ్రామంలోని ప్రముఖులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుడు అర్చక స్వామికి భార్య, ఇరువురు కుమారులు,కుమార్తె ఉన్నారు.

## తిమ్మాపురంలో ఘనంగా రథోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శ్రీరామ నవమి పర్వదినాన పురస్కరించు కొని ఆదివారం శ్రీ పట్టాభి రామస్వామి ఆలయం నుండి సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుతో ఆలయం నుండి రథోత్సవం వరకు జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ సీతారామ లక్ష్మణలను రథంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మహిళలు కొబ్బరి కాయలతో కొట్టడం సమర్పించుకు ఒన్నారు. గ్రామంలో పూరవీధులతో జై శ్రీరామా నామం ఓతో నినాదాలు చేశారు అనంతరం పూరింపుతో ఆలయం వద్దకు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దేశం పార్టీలో చేరిన ఆళ్లమూడి,పల్లెకోన లోని 40 కుటుంబాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని ఆళ్లమూడి,పల్లికొన గ్రామాల కు చెందిన 40 కుటుంబాలకు చెందిన వైసిపి సానుభూతిపరులు తెలుగుదేశం పార్టీ లో చేరారు.చేరిన వారికీ మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి ఆళ్లమూడి గ్రామం నుండి మట్లపూడి లక్ష్మణ్ రావు, పిల్లి సురేష్,పులివర్తి భాగ్యరాజు,శ్రీ పతి మహేష్, సిహెచ్ సునీల్,కనపర్తి వెంకటేశ్వర్లు,కనపర్తి చంద్రశేఖర్, కనపర్తి రామ కృష్ణ,కనపర్తి దినేష్,కనపర్తి అనంత్, కుమార్,కనపర్తి ఉదయ్ భాస్కర్, కనపర్తి నాగరాజు, కనపర్తి రవికుమార్, బత్తుల నాగరాజు,ఆళ్లమూడి శ్రీరాములు,పల్లెకోన గ్రామం నుండి మతంగి రూబేను, పులివర్తి రాఘవే ంద్ర,పులివర్తి రాధాకృష్ణ,పులివర్తి నాని, నన్నెపాక ప్రసన్న,పులివర్తి నాగ రాజు,పమిడిపాముల హనూక్ తోపాటు 25 కుటుంబాలవారు చేరారు. ఈ కార్యక్రమంలో వేమూరు జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు తూనుగుంట్ల సాయిబాబా,కైతేపల్లి షాలెం రాజు,రాయన ప్రసాదరావు, రాజులపాటి వెంకటేశ్వరరావు, వేజెం డ్ల సతీష్,మండవ రామకోటేశ్వరరావు,ఎంపీటీసీ దున్నా తిరుపతి బాబు, మద్ద చిన నాంచారయ్య,రావూరి ప్రసాద్ త దితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల కోసం పాటుపడే అనగానిని దీవించండి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని బొర్రవారిపాలెం లో ఆది వారం శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్ ఇంటింటికి తిరిగి టీటీడీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు, యువత ఎన్నో ఇబ్బందులకు గురైయ్యారు అన్నారు. దోచుకోవడం దాచుకోవటంమెతప్ప ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి చెందిన వారైనా మనశ్శాంతిగా జీవించడం కష్టంగా మారిందన్నారు. ప్రజలు గమనించి మంచి నాయకుడిని ఎన్నుకొని ఓటి వెయ్యాలన్నారు. రాష్ట్రంలో చంద్ర బాబుని ముఖ్యమంత్రి నియోజకవర్గం అనగాని సత్యప్రసాద్ కి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అయితే ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి పార్టీల జెండాలు నాయ కులు లేకపోవడం ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## 23న ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి చీరాల రాక



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ నామినేషన్ దాఖలు చేయబోవు సందర్భంగా ఆదివారం పందిళ్ళపల్లి అమంచి నివాసం వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణమోహన్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 23 తేదీన నా నామినేషన్ కార్యక్రమంలో భాగంగా పందిళ్ళపల్లి నుంచి చీరాల వరకు భారీ ర్యాలీగా వెళ్లి చీరాల పట్టణంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఆ సభలో పార్టీ ఏపీసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల పాల్గొంటారని, భారత జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరగబోవు అభివృద్ధి గురించి ప్రజలకు తెలియపరుస్తూ మాట్లాడతారని ఆయన అన్నారు. ఇప్పటివరకు నన్ను ఆదరించే ప్రజలు, నాకు సపోర్టు చేస్తూ, పార్టీ కోసం కృషి చేసే నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ 23వ తేదీ జరగబోవు ర్యాలీకి సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో పాల్గొనవలసిందిగా చీరాల నియోజకవర్గ ప్రజలకు ఆమంచి పిలుపు నిచ్చారు.

## అత్యంత వైభవంగా విద్యా గణపతి ఏడో వార్షికోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీ ఎదురుగా ఉన్న శ్రీ విద్యా గణపతి దేవాలయం ఏడవ వార్షికోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం స్వామి వారి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అష్టోత్తర శతనామార్చనతో అర్చన తదితర కార్యక్రమాలు భక్తుల అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. వేటపాలెం పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని గణపతి దేవుని సందర్శించి తమకు అన్ని విధాల మంచి జరగాలని కోరుకున్నారు. అనంతరం అన్నసంతర్పణ జరిగింది. విద్య గణపతి ఆలయ కమిటీ ప్రతినిధులు బొడ్డుశివప్రసాదరావు, పృథ్వీ ప్రసన్నాంజనేయులు, పింజల రామ్మోహన్రావు, ఊటుకూరి కాశీ విశ్వనాథం, కోడూరు రామకృష్ణ, వంకా సుధాకర్, వలుకుల శ్రీనివాస్ గాంధీ, లేళ్ల నాగార్జున తదితరులు కార్యక్రమాలు పర్యవేక్షించారు.

## ఎన్నికల ప్రచారంలో కరణం గీత, గోరంట్ల సుధారాణి





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం కొత్తపేట శ్రీలక్ష్మి శ్రీనివాసకాలనీ 3 రోడ్లు సెంటర్లో ఎన్నికల ప్రచారం చీరాల వైఎ స్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయవసిందిగా గడప గడపకు వెళ్లి కరణం గీతా, గోరంట్ల సుధరాణి ఎన్నికల ప్రచార కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత్ ఇండస్ట్రీస్ పూర్ణ, అవ్వ శ్రీనివాసరావు, నేరేళ్ల సత్యనారాయణ, గంజి వీరభద్రం, రామారావు, పోకూరి రామాంజనేయులు, పవన్, రమకూరి సురేష్, అమర్తపూడి రమాదేవి, వాసిమల్ల బ్రదర్స్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ శోభాయాత్ర బైక్ ర్యాలీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భావనారా యణ స్వామి గుడి ముందు విశ్వహిందూ పరిషత్ శ్రీరా మ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారా ముల కల్యాణ మహోత్సవంలో భాగంగా సాయంత్రం జై శ్రీరా మ్ శోభాయాత్ర బైక్ ర్యాలీ బాపట్ల భావనారాయణ స్వా మి గుడి దగ్గర ప్రారంభమై బస్టాండ్ మీదుగా చీల్ రోడ్డు చేరుకొని సాయిబాబా గుడి ముందు నుండి తిరుగు ప్ర యాణం భావనారాయణ స్వామి గుడికి చేరుకున్నారు. ఈ యాత్రలో బాపట్ల పట్టణ ప్రజలు విశ్వహిందూ పరిషత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## వైభవంగా జయాంజనేయ స్వామి తిరునాళ్లు



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వెలసి ఉన్న శ్రీ విజయ ఆంజనేయ స్వామి తిరుణాల ఆదివారం అంగ రంగ వైభవంగా జరిగింది. పూజారి రెంటచింతల సురేష్ కుమార్ స్వామి వారిని పూలతో అందంగా అలంకరించారు. స్వామివారికి ఉదయం నుంచి గణపతి పూజ మహన్యాస పూర్వకం మండపారాధన సహస్ర తమలార్చన మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగలు వండి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త బాలిరెడ్డి తీర్థప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# బీసీల సంక్షేమమే ఉమ్మడి కూటమి అజెండా

## 9వ వార్డులో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్‌న్యూస్: బీసీల సంక్షేమమే ఉమ్మడి కూటమి అజెండా అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని తొమ్మిదవ వార్డులో ఆదివారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఉమ్మడి కూటమి అధికారంలోకి రాగానే అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తానని అద్దంకి పట్టణాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించిందని తెదేపా అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ ను వైసిపి ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించిందని, 16,800 పదవులు దూరం చేశారని అన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక తిరిగి మరల 34 శాతం రిజర్వేషన్ ను పునరుద్ధరిస్తామన్నారు.

జగన్ రెడ్డి ఆదరణ లాంటి 30 పథకాలు రద్దు చేశాడని అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే 5000 కోట్లతో ఆదరణ పరికరాలు ఇస్తామని, మండల నియోజకవర్గ కేంద్రాలలో కామన్ వర్క్ షెడ్లు, ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాసెస్ కాదని, బీసీలు అంటే తమకు బ్యాక్ బోను క్లాసెస్ అని వారి సంక్షేమం కోసం అభ్యున్నతి కోసం ఎన్డీఏ కట్టుబడి పని చేస్తుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# మహాశక్తి పథకాలతో మహిళలు మరింత శక్తివంతం

## - గొట్టిపాటి ఝాన్సీ







పంగులూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం ద్వారానే మహిళాభివృద్ధి సాధ్యమని, మహాశక్తి పథకం ద్వారా మహిళలు మరింత శక్తివంతమవుతారని ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. జనకవరం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆదివారం ఎమ్మెల్యే సతీమణి గొట్టిపాటి ఝాన్సీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు, ఈసందర్భంగా గొట్టిపాటి ఝాన్సీ మాట్లాడుతూ మహిళలకు అన్నిరంగాల్లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చేది తెలుగుదేశంపార్టీయేనని అన్నారు. ఆడపడుచులకు స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన సమజీవనం కలిగించాలన్నదే తెలుగుదేశం ఆశయం అన్నారు. ఎన్టీఆర్ విద్య, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం మొదలు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వరకు తెలుగుదేశం పాలనలో తీసుకున్న నిర్ణయాలు తెలుగు మహిళల శక్తిని చాటాయని అన్నారు.గత అయిదేళ్లుగా రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలతో సామాన్యులు బతుకుబండి లాగడం కష్టంగా మారింది అన్నారు. పేదలను కష్టాలనుంచి గట్టెక్కించేందుకే చంద్రబాబు నాయడు సూపర్ -6 హామీలు ఇచ్చారన్నారు, అధికారంలోకి రాగానే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, 18 సంవత్సరాల నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం, తల్లికి వందనం పథకం ద్వారా సంవత్సరానికి ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి 15000 చొప్పున తల్లి ఖాతాలోజమ. మహిళల ఉన్నత చదువుల కోసం వడ్డీలేని రుణాలు అందించే కలలకు రెక్కలు పథకాన్ని కూడా ప్రకటించారని తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఝాన్సీ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ఓటు వేయడం మీ బాధ్యత..అభివృద్ధి చేయడం మా బాధ్యత

## - టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట,ఎమ్మెల్యే అభ్యర్థి కందుల

పొదిలి,మేజర్‌న్యూస్: ఓటు వేయడం మీ బాధ్యత..అభివృద్ధి చేయడం మా బాధ్యతని టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి,మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలు అన్నారు.శనివారం రాత్రి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ నివాసంలో జరిగిన ఓ కార్యక్రమంలో వారు మాట్లాడారు.పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీనిచ్చారు.రానున్న ఎన్నికల్లో ఎంపిగా తనను,ఎమ్మెల్యేగా కందులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.తొలుత మాగుంట,కందులకు గునుపూడి భాస్కర్ పూల మాలలు వేసి,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు..కార్యక్రమంలో కందుల రామిరెడ్డి,మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పొల్లా నరసింహారావుయాదవ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు దివ్వెల మురళి,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గొట్టిపాటి లక్ష్మిని అభినందించిన చంద్రబాబు

## - చంద్రబాబు చేతులు మీదుగా బి-ఫారం అందుకున్న గొట్టిపాటి




దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని చంద్రబాబు అభినందించారు. కురిచేడు మండలంలోని అబ్బయపాలెం గ్రామానికి చెందిన వెంకట రమణ డెలివరీ కోసం దర్శి లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరింది. ఆమెకు ఉమ్మా నీరు తగ్గటంతో అర్జెంటుగా ఆపరేషన్ అవసరం అని డాక్టర్ అందు బాటులో లేరని ఒంగోలు గాని గుంటూరు గాని తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. చివరి ప్రయత్నంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి ఫోన్ చేశారు. ఆమె కురిచేడు ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పటికీ వెంటనే స్పదించి దర్శి వైద్యశాలకు వచ్చి అప రేషన్ చేసి తల్లి బిడ్డను కాపాడారు. అందుకు చంద్రబాబు గొట్టిపాటి లక్ష్మిని అభినందించారు. నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి బి-ఫారం అందుకున్నారు. ఆదివారం మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో బాబు చేతుల మీదుగా లక్ష్మిగా బి-ఫారం అందుకుని దర్శి అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా దర్శి ప్రజలకు నేను రుణపడి ఉంటానని, సేవకురాలుగా పనిచేస్తానని, ఒక డాక్టర్‌గా గొట్టిపాటి వారసురాలిగా దర్శిని అభివృద్ధి చేస్తానని, విద్యా, వైద్య, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు, ఉపాధి అవకాశాలు పెంచేందుకు నిరుద్యోగులకు అవకాశాలు వచ్చే విధంగా పారిశ్రామిక అభివృద్ధికి, తాగునీటి సమస్యలు తీర్చేందుకు గొట్టిపాటి బిడ్డగా మీ ఇంటి ఆడబిడ్డగా పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎన్నికల్లో లక్ష్మి అను నన్ను మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

# చంద్రబాబు నాయుడు నుంచి బీ ఫారం అందుకున్న ఇంటూరి నాగేశ్వరరావు

## - 23 న కందుకూరులో నామినేషన్ తరలిరావాలని పిలుపు



కందుకూరు, మేజర్‌న్యూస్: టిడిపి,జనసేన, బిజెపికూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బీ పామ్ అందుకున్నారు. ఈనెల 23వ తేదిన ఇంటూరి నాగేశ్వర రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. మంగళ ˊవారం ఉదయం 10 గంటలకు, కందుకూరు టిడిపి కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభంకానుంది. ర్యాలీ పామూరు రోడ్డు కూడలి, ఎన్‌టి ఆర్ విగ్రహం అంకమ్మతల్లి దేవా లయం, పోస్టాఫీసు సెంటర్ మీదుగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగనుంది. మద్యా హ్నం 12 గంటలకు సబ్ కలెక్టర్ ఆఫీసులో నామినేషన్‌ను ఇం టూరి నాగేశ్వరరావు వేయనున్నారు. ఈ సందర్భంగా టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వేలాదిగా విచ్చేసి నన్ను ఆశీర్వదించాలని ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.

# వాహనాలు తనిఖీ చేసిన అధికారులు



పొదిలి,మేజర్‌న్యూస్: ఎన్నికల నేపద్యంలో స్థానిక మార్కాపురం అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం సాయంత్రం తహసిల్దార్ మహమ్మద్ జియా, సిఐ డి మల్లికార్జున రావు, నగర పంచాయతీ కమీ షనర్ చంద్రశేఖరరెడ్డి,ఎస్ఐ జి కోటయ్యలు పలు వాహనాలను తనిఖీ చేశారు.వాహనాల తనిఖీల్లో ఇన్‌చార్జి ఆర్ఐ కిలారి సుబ్బారావు,ఎస్ఎస్‌టి టీం సభ్యులు,పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రోజు రోజుకు టిడిపి క్యాడర్‌లో పెరుగుతున్న జోష్





## టిడిపిలోకి పెరిగిన వలసలు

## చంద్రబాబుతోనే అభివృద్ధి :గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని ప్రజలులో నమ్మకం కల్గింది అని జగన్ నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నియోజక వర్గంలోని పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో వై.సి.పిని వీడి టిడిపిలో చేరారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని 9వ వార్డులో 21 కుటుంబాలు వై.సి.పిని వీడి టిడిపిలో చేరారు. షేక్ బాషా ఆధ్వర్యంలో షేక్ బాషా, ఫాతిమ, మొహర నిషా, చిన్నవలి, జావీద్, కోటి రెడ్డి, జార్జి,, బాబు, చంటి, రాజు, బుల్లి, స్టీఫెన్, చిన్న కాశిం, చిట్టీ, జాన్ వేస్లి, శ్యాలిమి, యేసు, చంటు, మహమ్మద్ తదితరులు టిడిపి పార్టీలో చేరారు. ముండ్లమూరు మండలంలోని వేంపాడు ఎస్‌సి కాలనికి చెందిన 20కుటుంబాలు వైకాపాను వీడి టిడిపిలో చేరారు. గండి చిన్న అంజయ్య, పెద్ద అంజయ్య, గండి పేతురు, సాగి పోగు వకీయ్య, పుట్లూరి రమణయ్య, చిన్న, గంగుల కేశవ, తదితరులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. దొనకొండ మండలంలోని పోలెపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వై.సి.పిని వీడి టిడిపిలోకి చేరారు. దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగుల పాటి శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నారెడ్డి వెంకట రామిరెడ్డి, రామిరెడ్డి, అన్నారెడ్డి పెద్దిరెడ్డి, అన్నారెడ్డి శివ రెడ్డి, కొత్తము నారాయణ రెడ్డి, పుచ్చాకాయల రాజారావు, వేంకటాద్రి, వై.వెంకటయ్య, యం.వెంకట సుబ్బారెడ్డి, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, పి.కొండలు రాజు, వెంకారెడ్డి, వై.సి.పిని వీడి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. అందరికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన చంద్రబాబు లక్ష్యం: నరేంద్రవర్మ





బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ప్రచారానికి బాపట్ల పట్టణంలో గల 10,11, 12, 14వ వార్డులోని ప్రజలు, అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది, తీన్మార్ డప్పులతో కోలాహలంగా ప్రచారం ఆద్యంతం ఉత్సవాన్ని తలపించింది. ప్రచారంలో భాగంగా స్థానిక సమస్యలపై వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తాగునీరు, మురికి కాలువల ప్రక్షాళన, దోమల నివారణ, వీధి దీపాలు మొదలగు సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.

అంతేకాకుండా వచ్చేది తమ సంకీర్ణ కూటమే అని, చంద్రన్న సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుంద న్నారు. నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనే ధ్యేయంగా పెట్టుకున్నారని నరేంద్ర వర్మ అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు, మైనారిటీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అందుకు అనుగుణంగా వృద్ధాప్య ఫెంక్షన్లను రూ.4000లకు పెంచామ న్నారు. బిడ్డల చదువు కోసం ఇంట్లో చదువుకునే ప్రతిబిడ్డకు సంవత్సరానికి రూ.15000లు ఇస్తామన్నారు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణంతో పాటు, సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రతి ఇంటికీ ఇవ్వనున్నామన్నారు,

18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడపడుచుకి నెలకు 1500 రూపాయల ఆర్థిక సహాయం, రైతులకు ఏటా రూ.20000ల పంట సహాయాన్ని తమ ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ప్రజలకి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపి, బీజేపీ, జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24న దామచర్ల జనార్ధన్ నామినేషన్

## టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలి

## ఉదయం 9గంటలకు మినీస్టేడియం నుండి చర్చిసెంటర్ వరకు ర్యాలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 24వ తేదీన ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. 24వ తేదీ ఉదయం 9 గంటలకు ఒంగోలు నగరంలోని మినీ స్టేడియం వద్ద నుండి చర్చి సెంటర్ వరకు జరిగే భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు.

# జాతీయస్థాయి పోటీల్లో సత్తాచాటిన నారాయణ విద్యార్ధులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని ధారావారితోటలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీషు కంప్యూటర్, సోషల్ జనరల్ నాలెడ్జ్‌లలో జరిగిన పోటీల్లో మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏజీఎం, ఆర్ఐ, ప్రిన్సిపల్‌లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కేవలం పుస్తకాల్లో ఉన్నది మాత్రమే కాకుండా ఎటువంటి పోటీ పరీక్షలైనా ఎదుర్కొని విజయయాలను సాధించే దిశగా అడుగులు వేయడానికి మేము ఎప్పుడు ముందుటామని తెలియజేశారు. ర్యాంకులు సాధించిన వారికి పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజయానికి కృషి ఉపాధ్యాయులను ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పెద్దిరెడ్డి, కో ఆర్డినేటర్ శరత్, ప్రిన్సిపల్ వేదవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవతం చేశారు.

# కిమ్స్‌లో నాదెండ్ల బ్రహ్మం చౌదరిని పరామర్శించిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలు నగరంలోని కిమ్స్ హాస్పిటలో వైద్యం పొందుతున్న దర్శి నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త నాదెండ్ల బ్రహ్మం చౌదరినిని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని దామచర్ల వైద్యులకు సూచించారు. దామచర్ల వెంట మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ హరిహర క్షేత్రం 18వ వార్షికోత్సవ వేడుకలు



## విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు రాక

## రెండు రోజులు జరగనున్న హెూమాలు, శాంతి కల్యాణం, మహా అన్న సంతర్పణ

## మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో విశేష హెూమాలు, పూజలు. హాజరుకానున్న ప్రముఖులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి నుండి రెండు రోజుల పాటు శ్రీ హరిహర క్షేత్రం 18 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, ఆలయ ధర్మ కర్తలు ఒక ప్రకటనలో తెలియ చేశారు. శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 17 సంవత్సరాలు పూర్తి చేసుకొని అష్టాదశ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా విశాఖ శారదా పీఠం శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, మరియు విశాఖ శారద పీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మా నందేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఏప్రిల్ 22 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 23 వ తేదీ వరకు శ్రీ హరిహర క్షేత్రం 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిద్దా రాఘవ రావు తెలిపారు. పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర మహాస్వామి,, మరియు ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్ర నందేంద్ర స్వామి వారు శ్రీ హరిహర క్షేత్రంలో జరుగు కార్యక్రమాలలో స్వయంగా పాల్గొని భక్తుల కోసం అనుగ్రహ సంభాషణలు ఇస్తారని శిద్దా రాఘవరావు వివరించారు .అంతే కాకుండా ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల ఆస్థాన పండితులు, రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన వేద పండితులు పాల్గొంటారని శిద్దా రాఘవరావు తెలిపారు.శ్రీ హరిహర క్షేత్రంలో రెండు రోజులపాటు జరిగే హెూమాలు, విశేష పూజా కార్యక్రమాలు, అయ్యప్పస్వామి మహా పడి భజన,మహా పూర్ణాహుతి, నగరోత్సవం, శాంతి కల్యాణంలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని శిద్దా రాఘవరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# టిడిపిలోకి 100 మంది చేరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని 1వ డివిజన్ పరిధిలోని త్రోవగుంటలో వైసిపి నేతలు, కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి నాయకులు కండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. వైసీపీ నాయకులు గోళ్ళ సొతంత్రం, కండే వెంకట్రావు, గోను సిసంద్రి, నావూరు ముస లయ్య, బల్లి గోవిందులతో పాటు వారి అను చరులు, కుటుంబ సభ్యులు సుమారు 100 మంది టిడిపిలోకి చేరారు. ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా అధ్య క్షులు షేక్ రియాజ్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. దామచర్ల వెంట గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం అసెంబ్లీ అభ్యర్థి ఎరిక్షన్ బాబు, పార్టీ నాయకులు కోటపాటి జనార్ధన్, మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు యర్రంనేని లక్ష్మినారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**50వ డివిజన్‌లో....**

నగరంలోని 50వ డివిజన్ నందు నెహ్రు నగర్‌కు చెందిన వైసీపీ బూత్ ఇంచార్జి కన్వీనర్ ఉడత శంకర్, ఎస్‌కె కరిముల్లా, షేక్ సైదా,ఎస్ దుర్గాప్రసాద్, టీ. శ్రీను నాయుడు, పథకమూరు సాయలు టిడిపిలోకి చేరారు. వారితో పాటు అనుచరులు, బంధువులు 30 మంది కూటమి అభ్యర్థి దామచర్ల, షేక్ రియాజ్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, సోమిశెట్టి శ్రీను, షేక్ షాబీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జగన్‌కు మా మద్దతు

- మీడియాతో మాదిగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మా మద్దతు సంపూర్ణంగా ఉంటుందని మాదిగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ వెల్లడించారు. ఆదివారం నగరంలోని కోలాస్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలినేని ప్రణీత్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ పాలనలోనే మాదిగ జాతి అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమ పథకలతో మాదిగ జాతి కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు వచ్చాయన్నారు. మళ్లీ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే మాదిగ జాతికి మేలు జరుగుతుందన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకూడదన్నారు. ఆ పార్టీలకు మాదిగ జాతిని అడ్డుపెట్టుకొని మందా కృష్ణ మాదిగ ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా మాదిగ జాతి వైఎస్ఆర్‌సిపికి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# మా అన్నను వేధిస్తున్న వదినపై కేసు నమోదు చేయాలి

## - దిశా లేడీ కానిస్టేబుల్ పై ఆడపడుచు ఆరోపణలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రేమించి, పెళ్ళాడి, చదివించి, ఉద్యోగం తెప్పించిన మా అన్నను వేధిస్తున్న దిశా లేడీ కానిస్టేబుల్ పై పోలీసులు కేసు నమోదు చేయాలని బాధితులు సోదరి నవీనడిమాండ్ చేశారు. స్థానిక ఎంసీఏ భవన్లో ఆదివారం నవీన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధోనేపూడి వరలక్ష్మి, ప్రవీణ్ కుమార్‌లు ప్రేమించి పెళ్లి చేసుకున్నారన్నారు. వరలక్ష్మిని పెళ్లి చేసుకున్న ప్రవీణ్ కుమార్ ఆమెని చదివించి కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చేలా అహర్నిశలు కృషి చేశారన్నారు. వరలక్ష్మికి పోలీసు ఉద్యోగం వచ్చిన తర్వాత ఇంటిలో చిన్న చిన్న గొడవలు ప్రారంభమయ్యాయి అన్నారు. తన భర్త తనను అనుమానిస్తున్నారని నెపంతో ముందుగానే వరలక్ష్మి ప్రవీణ్ కుమార్‌తో గొడవ పడేది అన్నారు. ఈ నేపథ్యంలో కారుమంచి నుండి ఒంగోలుకి కాపురం మార్చిన వీరు తిరిగి కాపురాన్ని కారుమంచిలో పెట్టారన్నారు. అయినప్పటికీ వీరిలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. గతంలో ఒకసారి వరలక్ష్మి తన ఉన్నతాధికారి బైకుపై చూసిన ఉన్నతాధికారి భార్య వరలక్ష్మికి వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగిందని నవీన పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో పురుగు మందు తాగి ఆ



నేరాన్ని కూడా ప్రవీణ్ కుమార్ పై నెట్టేందుకు ప్రయత్నించారు అన్నారు. ఆపాటికే ప్రవీణ్ కుమార్ వద్ద ఉన్న బంగారాన్ని, ఆస్తులను వరలక్ష్మి తన పేరున రాయించుకున్నారన్నారు. గత నెల 21వ తేదీన బైక్ యాక్సిడెంట్ అయ్యి ప్రవీణ్ కుమార్ ను హాస్పిటల్లో చేర్పించామన్నారు. అయితే వరలక్ష్మి ప్రవీణ్ కుమార్ ను చూసేందుకు కూడా రాలేదన్నారు. అయితే అది బైక్ యాక్సిడెంట్ కాదని, కొట్టిన గాయాలని గ్రహించిన తాము పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన ఎవరు కేసు నమోదు చేసుకోవడం లేదన్నారు. హాస్పిటల్లో ఉన్న ప్రవీణ్ కుమార్ ను వరలక్ష్మీ పట్టించుకోవడం లేదన్నారు. వారి కుమార్తెను కూడా తమ వద్ద వదిలి వేశారన్నారు. తాను ఒక కానిస్టేబుల్ని అని తనకు పోలీసు ఉన్నతాధి కారులం దరూ తెలుసని, తన పైన కేసు ఎవరు నమోదు చేయరని, పోలీసులంతా తనపక్షమేనని వరలక్ష్మి బెదిరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరలక్ష్మి పై వెంటనే కేసు నమోదు చేసి, తమ ఆస్తులు తమకు ఇప్పించాలని పోలీసు ఉన్నతాధి కారులను నవీన కోరారు. మీడియా సమావేశంలో బాధితుడు తల్లి బి. అరుణ, కుమార్తె నిత్యశ్రీ పాల్గొన్నారు.

**పోటీపరీక్షల ప్రత్యేకం**

## విజేతల క్లబ్‌లో ఉండాలంటే....

# కొంత మార్గదర్శనం ... మరికొంత కాన్సెప్ట్..!

**పోటీ పరీక్షలు రాస్తే కొందరికే ఉద్యోగాలు వస్తాయి, ఎందుకు? అని మనం ప్రశ్నిద్దాం! జవాబు, ఉద్యోగాల సంఖ్య తక్కువ, పరిమితం కాబట్టి. మరి ఈ వ్యాఖ్యానం నిజమేనా? నేనంటోంది ఆ ఉద్యోగాలు పొందిన వారిలో మనమూ ఎందుకు లేము? ఉద్యోగాల సంఖ్య ఎక్కువా లేదా తక్కువ కాదు. విజేతల క్లబ్‌లో మనం ఎందుకు చేరడం లేదు? ఒకసారి ప్రశ్నించుకుందాం.**

మొన్నటికి మొన్న గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో యాభై, అరవై మార్కులు సాధించి నెగిటివ్ మార్కుల మేనేజ్ మెంట్ లేక 20కి పడిపోయినవారు లక్షల్లో ఉన్నారు. ఎందుకిలా జరిగింది? ఈ విషయాన్ని మీరందరూ కొంచెం గట్టిగానే ఆలోచించాలి. ఆలోచన తర్వాత ఒక నిర్ణయానికి రావాలి. అనంతరం మళ్ళీ ఆ తప్పు చేయవద్దు.

పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యేవారికి ఓర్పు, సహనం, ఆలోచన, విశ్లేషణ ఉండాలి. దుందుడుకు స్వభావం నప్పదు. రేపటిరోజున జాబ్‌లో వందల వేల మందితో మమేకం అయి జాబ్ చేయాలి. "అమ్మయ్య, నాకు జాబ్ వచ్చింది, ఇక చాలులే, నా వరకు నాకు ఓకే, బాగానే ఉంది." అని అనుకోవడానికి లేదు. ప్రభుత్వం తరుపున లక్షల మందికి జవాబుదారీ కావాలి. విసుక్కోకూడదు. తూలనాడకూడదు. జవాబుదారీగా ప్రభుత్వానికి కూడా ఉండాలి.

ఈ పరంపరలో ముందుగా మెయిన్స్‌లో భాగంగా సబ్జెక్టుల ప్రిపరేషన్ ఎలా ఉండాలి? అన్న అంశంలో భాగంగా 'ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి' గురించి ఒక మంచి కాన్సెప్ట్ చెప్పుకుందాం! ఈ వారం మన కాన్సెప్ట్ 'శాతవాహనులు-బ్రాహ్మణులు' అన్నది. గత పోటీ పరీక్షల్లో శాతవాహనులు ఏ కులస్తులు అని అడిగారు. కనుక మొదటిగా కులాలు పుట్టింది, పుట్టించింది శాతవాహనులే కావడం విశేషం. ఇక్కడ కులం వేరు, వర్ణం వేరు. మనువు సృష్టించిన వర్ణవ్యవస్థలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అని నాలుగు వర్ణాలుఉన్నాయి. ఇందులో శాతవాహనులు బ్రాహ్మణులు అని చెప్పబడింది. దీనికనుగుణంగానే శాతవాహన రాజులు పురాణాలు రాయించి, తమ స్థాయిని సమర్థించుకున్నారు. కనుకనే మత్స్యపురాణం శాతవాహన రాజులని 30 మందిగా పేర్కొంది.

ఇక్కడ మనకి మరో సమస్య వస్తుంది. శాతవాహనులు బ్రాహ్మణులు కదా? మరి క్షత్రియులలాగ పరిపాలన చేసారేమిటి? అలానే ఆంధ్రా, తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటకలను క్షత్రియులు కాక బ్రాహ్మణులయిన శాతవాహనులు పాలించడం ఏమిటి? బ్రాహ్మణులు క్షత్రియులకి రాజగురువులుగా, మంత్రులుగా, అంతరంగిక సలహా దారులుగా ఉండాలి గాని ఆంధ్రాని 450 సంవత్సరాలు పాలించడం ఏమిటి? అంటే, ఆంధ్రాలో ఆ సమయానికి క్షత్రియ వ్యవస్థ వర్ణ వ్యవస్థ ప్రభావం అంతగా లేదు. పాలించుకోవడానికి కావలసి నన్ని సహజ వనరులున్నాయి. కనుక బ్రాహ్మణులైన శాతవాహనులు పరిపాలనా బాధ్యతను చేపట్టి విజయవంతంగా



పాలించారు.

అలానే ఇనుము వాడకం వల్ల అనేక ప్రదేశాలు పంట పొలాలుగా మార్చబడినాయి. హాలికలు అనే వారి నాగలి వ్యవసాయ క్షేత్రాలను సీత క్షేత్రాలుగా (పచ్చని పంటల పొలాలు) మార్చేసాయి. దీనిద్వారా వ్యవసాయం చేసిన శూద్ర వర్ణాల వారి ఆర్థికత పెరిగింది. కనుక పైనున్న పాలకులను ప్రశ్నించడం ప్రారంభించారు. కనుక వీరి వద్ద కల ఆర్థిక మిగులును పన్నుల రూపేణా లాగాలని రకరకాల పన్నులు ప్రవేశపెట్టారు. ఇలా శాతవాహన కాలానికి భాగ, బలి, హిరణ్య, తుల్యమేయ, కారుకర గా పన్నుల వ్యవస్థ పరిణమించింది.

ఇక శాతవాహనులు బ్రాహ్మణులు కనుక వారి పాలనలో ప్రధానవిధి వర్ణాశ్రమ ధర్మ రక్షణ మరియు వైదిక మత పునరుద్ధరణ. దుష్టులను శిక్షించాలన్నది నిజమే, అది జరిగింది. కానీ వీరి ప్రథమ ప్రాధాన్యం మాత్రం వర్ణ సంకరం కాకుండా కాపాడుకోవడం. కనుకనే గౌతమీపుత్ర శాతకర్ణికి 'ఏకబ్రాహ్మణ' అనే బిరుదు ఉంది. తమ వర్ణాన్ని కాపాడుకోవటానికే గౌతమీపుత్ర శాతకర్ణి శకులతో 18సంవత్సరాలు యుద్ధం చేసి నహపాణుని ఓడించడం జరిగింది. అంతేకాదు, క్షత్రియ దర్పమాన మర్దన బిరుదు పొందడం జరిగింది. అంటే తాను బ్రాహ్మణుడు కనుక క్షత్రియులైన శకుల దర్పాన్ని, మదాన్ని అణిచినవాడని అర్థం.

శాతవాహన రాజులు యజ్ఞాలు చేయడం కూడా వారి బ్రాహ్మణత్వానికి నిదర్శనం. రెండో శాతకర్ణి చేసిన యజ్ఞాలు మరియు ఒక రాజు యజ్ఞశ్రీ శాతకర్ణి అయితే యజ్ఞాలు చేసి చేసి యజ్ఞశ్రీ బిరుదు పొందడం కూడా శాతవాహనుల బ్రాహ్మణాభిమానానికి నిదర్శనం. మనకి పోటీ పరీక్షల్లో శాతవాహనులు ఏ మతస్థులు? అని అడిగితే వైదికం అని ఆన్సర్ చేయాలి. వైదిక మతస్థుల లక్షణాలు అడిగినపుడు యజ్ఞాలు చేయడం, పురాణాలు రాయించడం, వర్ణాశ్రమ ధర్మాలు కాపాడడం, వైదికధర్మ ప్రతిష్ఠాపన అని బిరుదులు పొందడం, తిథివార నక్షత్రాదులను బట్టి పాలించడం ఇవన్నీయూ వైదికం లక్షణాలే.

శాతవాహనులు బ్రాహ్మణులు మరియు వైదిక మతస్థులు. కానీ పరమత అసహనపరులు కాదు. నాటి కాలంనాటి జైనం, బౌద్ధాలకి సముచిత ఆదరణ కల్పించారు. మీకో విషయం తెలుసా? శాతవాహనులు తొలుత జైన మతస్థులు. ఇంకో విషయం తెలుసా? శాతవాహనరాజులు బౌద్ధ మతాన్ని పాటించారు. ఇంకా వివిధ వృత్తి సంఘాల వారు వ్యవసాయదారులు, చేతి వృత్తుల వారు కూడా బౌద్ధ మతాన్ని అవలంబించారు. పరమత సహనం శాతవాహనుల ప్రథమ లక్షణం. శాతవాహన రాజులు సైతం బ్రాహ్మణులైనా, వైదిక మతస్థులయినా, రెండో శాతకర్ణి సాంచి బౌద్ధ స్థూపానికి దక్షిణ తోరణం నిర్మించాడు. అలానే గౌతమీపుత్ర శాతకర్ణి కుమారుడు వాశిష్ఠపుత్ర ద్వితీయ పులోమావి అమరావతి బౌద్ధ స్థూపానికి నగిషీలు చెక్కించి అలంకరణలు పేర్చి పునరుద్ధరణ చేసాడు. ఇక యజ్ఞశ్రీ శాతకర్ణి పక్కా యజ్ఞాలు చేసి వైదిక మతాభిమానిగా మనకు కనిపించినప్పటికినీ తాను మహాయాన బౌద్ధ ఆచార్య నాగార్జునుడికి నాగార్జున కొండ వద్ద పారావత విహారాన్ని నిర్మించాడు. ఇక్కడున్న నాగార్జునుడు అనేక బౌద్ధ గ్రంథాలను సంస్కృతంలో రాసాడు. ఇండియన్ ఐన్‌స్టీన్ బిరుదు పొందాడు. దక్షిణాదిన రాయబడిన మొదటి రాజనీతి గ్రంథం సుహృల్లేఖను కూడా నాగార్జునుడే రాసాడు.

ఇంతవరకు మనం చెప్పుకున్నదాని సారాంశం ఏమంటే శాతవాహనులు బ్రాహ్మణులు. కనుక వారి పాలనలో మనకు లభించే బ్రాహ్మణ ప్రభావిత అంశాలు ఏవో గమనించాలి. అంతేకాదు, శాతవాహనులు బ్రాహ్మణులు అని చెప్పడానికి సమర్థించే అంశాలేవి? అని అడిగినపుడు పైన మనం చర్చించిన ప్రతి అంశం కూడా మీకు ఉపయోగపడేవే. దీనిని గమనించాలి. ఇలా ప్రతి టాపిక్‌కి కాన్సెప్ట్ చదివితే ఇచ్చిన ప్రశ్నాపత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చును.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## నెలాఖరు లోపు ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 2024-2025 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఇంటి పన్నులు, ఖాళీ స్థలము పన్నులు ఈ నెల 30వ తేది లోపు మొత్తం పన్ను ఏక మొత్తముగా చెల్లించి 5శాతం రాయితీ పొందగలరన్నారు. డిమాండ్ నోటీసు కోసం ఎలేచి చూడకుండా మీ అసెస్మెంట్ నెంబర్ లేదా డోర్ నంబర్ లేదా పాత ఇంటి పన్ను రసీదుతో నగర పంచాయితీ కార్యాలయం నందు గల ప్రత్యేక కౌంటర్ నందు పన్ను చెల్లించ వలసిందిగా తెలియజేశారు. సెలవు దినాలలో గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సువర్ణ అవకాశంను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వన్యప్రాణిని వేటాడిన కేసులో పాత ముద్దాయి అరెస్ట్

**- పరారీలో ఉన్న నిండుతుడిని వెంటాడి పట్టుకున్న అటవీశాఖ డిప్యూటీ రేంజి అధికారి డి.వంశీకృష్ణ**

**- వన్యప్రాణులని వేటాడితే కఠిన చర్యలు తప్పవు**

**- దిగువమెట్ట డిప్యూటీ రేంజి అధికారి డి.వంశీకృష్ణ**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువమెట్ట వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని దిగువ మెట్ట డిప్యూటీ రేంజి అధికారి డి.వంశీకృష్ణ వేటగాళ్లను హెచ్చరించారు. గత సంవత్సర కాలంగా కణితిని వేటాడి చంపిన కేసులో ముద్దాయిగా ఉన్న మన్నెం రంగయ్య సంవత్సర కాలంగా పరారీలో ఉన్నడు నిందితుడు నరుకుడు తిప్ప వద్ద అటవీ ప్రాంతంలోని సంచరిస్తుండనే పక్క సమాచారంతో డిప్యూటీ రేంజి అధికారి డి.వంశీకృష్ణ తన



సిబ్బంది తో కలసి అతి చాకచక్యంగా నిండుతుడిని వెంటాడి పట్టుకున్నామన్నారు. అనంతరం నిండుతుడిని గిద్దలూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ ముందు హాజరుపరుచగా మే 3 వరకు అతనికి రిమాండు విధించగా అతడిని గిద్దలూరు సబ్ జైలుకు తరలించడం జరిగిందిని డిప్యూటీ రేంజి అధికారి డి.వంశీకృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో అటవీశాఖ బిట్ అధికారులు ఎస్.ఏ ఖయుమ్, ఎన్.క్రాంతి తేజ, డి.లక్ష్మీ నాయక్, పీ. సురేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 25 కుటుంబాలు వైసీపీలో చేరిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు 25 కుటుంబాలు వారు 25 కుటుంబాల వారు ఆదివారం దర్శి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. పార్టీలో చేరిన వారు చాట్ల రవి, చాట్ల ఎలీషా, పేరుపోక గణేష్, చాట్ల థామస్, చాట్ల వీరయ్య, చాట్ల



జాషువా, చాట్ల లోకబాబు, చాట్ల నెహెమ్యా, చాట్ల కోటేష్, చాట్ల విజయ్, చాట్ల ఏసుదాసు, పెద్దేటి వెంకయ్య, చాట్ల రమేష్, చాట్ల కోటేశ్వరమ్మ, చాట్ల అంజలి, చాట్ల రాణి, పేరుపాక ప్రియాంక, చాట్ల సురేష్, చాట్ల స్వామి చేరారు. మండల వైకాపా ఇన్చార్జి మస్తాన్ రెడ్డి, గ్రామ నాయకులు గుజ్జుల యోగి రెడ్డి, గుజ్జుల వెంకటేశ్వర్ రెడ్డి, వై.కొండా రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## ఇంటింటి మన కందుల ప్రచారం విగ్నేష్ రెడ్డి

పొదిలి, రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని తలమల్ల గ్రామపంచాయతీలో ఇంటింటికి మన  కందుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో



మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేశ్వర్ రెడ్డి ఆదివారం నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ,పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు

**- ఆర్ఓ లోకేశ్వరరావు**

దర్శి, మేజర్‌న్యూస్: ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ నందు ఆరవ తరగతి విద్యార్థులకు మోడల్ ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించే విషయంలో తగిన చర్యలు, ఏర్పాటులు చేసినట్లు ఆర్.ఓ యం.వి.ఎస్ లోకేశ్వరరావు తెలిపారు. అందుకు సంబంధించి బారికేడింగ్ చేస్తూ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసి సెంట్రల్ ఆర్మ్ ఫోర్సెస్ భద్రతా సిబ్బంది, పోలీసు సిబ్బంది, దర్శి నియోజకర్గం రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్, దర్శి మున్సిపల్ కమిషనర్, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, స్ట్రాంగ్ రూం ప్రాంతానికి వేరొక వైపు నిర్వహించుటకై కట్టుదిట్టమైన పోలీసు పహారా, బ్యారికేడింగ్ చేస్తూ పరీక్ష వ్రాయడానికి వచ్చిన విద్యార్థులకు ఏ విధమైన ఆటంకం కలుగకుండా తగు ఏర్పాట్లు చేయడమైనదని ఆర్. ఓ తెలిపారు.ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా సదరు పరీక్ష నిర్వహణ మొత్తం రాజకీయ పార్టీల ప్రతినిధుల



సమక్షంలో పూర్తి స్థాయి వీడియోగ్రఫీ చేస్తూ నిర్వహించడమైనది. దర్శి సి. ఐ సమివుళ్ళ, ఎస్. ఐ సుమన్,సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్సెస్ భద్రతా వలయంగా ఏర్పడి పరీక్ష నిర్వహణ మొత్తం ప్రశాంతంగా జరిగేట్లు సహకరించారు. మినిట్స్ మూలకంగా సదరు పరీక్ష నిర్వహణ జిల్లా ఎన్నికల అధికారి వారికి రిపోర్ట్ చేశారు.

## బ్రహ్మం చౌదరిని పరామర్శించిన గోరంట్ల

దర్శి, మేజర్‌న్యూస్: అద్దంకి - రేణంగివరం రహదారిలో జరిగిన కారు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త నాదెండ్ల బ్రహ్మం చౌదరిని దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ పరామర్శించారు. పరామర్శించి,



మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ కోరారు. ఆయన వెంట తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు ఓబులరెడ్డి, నాయకులు బడే తదితరులు బ్రహ్మం చౌదరిని పరామర్శించారు.

## అక్షరవైద్యుడు భాషోద్యమ సేనాని 'పూర్ణచందు'

**2024 పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల సాహిత్య పురస్కార సభ**

అద్దంకి, మేజర్ న్యూస్: అక్షర వైద్యుడు బాషోద్యమ సేనాని పూర్ణ ప్రజ్ఞాశాలి పూర్ణచందు అని డీవీఎం సత్యనారాయణ అన్నారు. పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల సాహిత్య పురస్కార సభ కార్యక్రమం గాంధీ బొమ్మ సెంటర్ నందుగల మారం వారి సేవా సదన్ లో ఆదివారం ఉదయం జరిగింది. ఈ సభకు డివిఎం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. చప్పిడి వీరయ్య సభాహ్వానం చేశారు. పురస్కార గ్రహీత పరిచయాన్ని వారణాసి రఘురామ



శర్మ చేశారు. పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలను అద్దంకి ప్రసన్న వివరించారు. పురస్కార గ్రహీత డాక్టర్ పూర్ణచందు 50 ఏళ్ల సాహిత్య ప్రయాణాన్ని కెవి పోలిరెడ్డి సభకు తెలియజేశారు. పూర్ణచందు రాసిన "ముక్కాల" పుస్తకాన్ని డాక్టర్ యు దేవ పాలన, "సొంపైన తెలుగు" పుస్తకాన్ని ఆర్.వి రాఘవరావు "పరువు" పుస్తకాన్ని ఇలపావులూరి శేషతల్ప సాయి, "మరో తెలుగు సూర్యుడు పీటర్ పెర్సివాల్" పుస్తకం గురించి కొండకావూరి కుమార్ సభకు వివరించారు. పురస్కార గ్రహీత పూర్ణచందు మాట్లాడుతూ ప్రాచీన కావ్యాలను పునర్ మూల్యాంకనం చేయాల్సిన బాధ్యత రచయితలపై ఉందని చిన్నయసూరి అచ్చతెలుగు పదాలను తన గ్రంథాలలో విరివిగా వాడారని వాటి అర్థాలు తెలియక చిన్నయ్యసూరిని అపార్థం చేసుకున్నారని, అందుకే తాను చిన్నయసూరి పదకోశం కోసం పరిశోధన చేస్తున్నానని, అలాగే అన్నమయ్య తన కావ్యాలలో నాటి ఆంధ్రుల ఆహార పదార్థాలను అచ్చమైన తెలుగు పదాలతో చొప్పించారని అన్నారు. కావాలంటే మంచి గురువులు వరంగా దొరకాలని, మంచి పుస్తకాలు వరంగా లభించాలని విస్తృతంగా చదవాలని వ్రాసిన వానిలో అనవసరమైన పదాలను జల్లడబట్టి వేరువేసి నాణ్యమైన కవిత్వాన్ని అందించాలని కోరారు. అనంతరం పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల సాహిత్య పురస్కారం 2024 పురస్కార ద్రవ్యం పదివేల రూపాయలను, పట్టు వస్త్రాలను, జ్ఞాపకను పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ దంపతులు పురస్కార గ్రహీతకు అందజేశారు. సాహితీ మిత్ర మండలి కార్యవర్గం గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), చంద్రశేఖర్, విజయలక్ష్మి చుండూరి మురళి సుధాకర్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పూర్ణచంద్రరావు, సీతారామశాస్త్రి, దివాకర దత్తు, ఆంజనేయులు, చిన్ని మురళీకృష్ణ, రామకోటేశ్వరరావు, నరసింహారావు, భువనేశ్వరి, ప్రసాదు, రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

## రైజ్‌లో అట్టహాసంగా ఫేర్‌వెల్ వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు నేడు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాలల కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాలల చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సివిల్ బ్రాంచ్ నాల్గవ సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి



పోటీ ప్రపంచములో సివిల్ రంగానికి ఎన్నో అద్భుత అవకాశాలు ఉన్నాయని వాటిని దక్కించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ భవిష్యత్తులో తమ వంతు కృషి చేసి తమ జీవితాలను అభివృద్ధి వైపు మళ్ళించుకోవాలని, తల్లితండ్రులకు అండగా ఉండాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సాయి ప్రకాశం కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు ఫేర్‌వెల్‌ను ఘనంగా జరుపుకున్నారు. సివిల్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు తమ సీనియర్స్ నాల్గవ సంవత్సరము విద్యార్థులను కార్యక్రమానికి ఆహ్వానించిన తీరు అందరిని అలరించింది. విద్యార్థులు వారి విభాగాలకు చెందిన విద్యార్థుల మరియు సీనియర్ విద్యార్థులు వారి అనుభవాలను అందరితో పంచుకుంటూ భావోద్వేగానికి గురి అయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి కళాశాలల డైరెక్టర్ డాక్టర్ ఎవి



భాస్కర రావు మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి అయిన విద్యార్థులు తరువాత ఎన్నో రంగాలలో వారి ప్రతిభను ప్రదర్శించి మంచి పేరు తెచ్చుకోవాలని తెలియచేశారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులే స్వయంగా నిర్వహించటం వలన వారిలోని ఐక్యత, స్కిల్స్, సీనియర్స్ ద్వారా వారి అనుభవాలను తెలుసుకొనేందుకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కే.మల్లికార్జున రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## కొండా రెడ్డికి బి-ఫారం అందచేసిన షర్మిల

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి చేతులమీదుగా బీ-ఫారం ను దరిశి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరి కొండారెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డికి సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ రాఘువీర రెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్దరాజు, మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రకి ఏఐసీసీ సెక్రెటరీ సిరిమల్లి ప్రసాద్‌కి, ప్రకాశం జిల్లా



అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేస్తూ దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీని గెలిపించమని దర్శి నియోజకవర్గం ప్రజలని కోరుక్కుంటూ దరిశి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరి కొండారెడ్డి అన్నారు.

## ఈసీ నిబంధనలు తప్పక పాటించాలి

**-డీఎస్పీ బేతపూడి ప్రసాద్**

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఎలక్షన్ కమీషన్ ఆదేశాలను అభ్యర్థులందరూ తప్పక పాటించాలని డీఎస్పీ బేతపూడి ప్రసాద్ అన్నారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం డీఎస్పీ బేతపూడి ప్రసాద్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ డీజేకి అనుమతి లేదని, అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా ఫోన్ చేసి చెప్పామని అన్నారు. పోలీసులం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని, బాణాసంచా కాల్చేందుకు అనుమతి లేదని, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఈసీ నిబంధనల పత్రాల అందజేశామని, అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని కోరారు.




## విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ మరియు దూర దృష్టి కల నాయకుడని సమర్థులైన చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకునేందుకు



టిడిపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ పిలుపునిచ్చారు మండలంలోని మినీ కళ్ళు గ్రామంలో తన తండ్రి ఎమ్మెల్యే గొట్టిపాటికి మద్దతుగా ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని జాబు రావాలంటే నిరుద్యోగులకు బాబు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం కార్యక్రమంతో ఇంటిలో చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15 వేల ఆర్థిక సాయం 18 సంవత్సరాల నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయల సాయం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు రైతుకు సంవత్సరానికి 20వేల ఆర్థిక సాయం ఒంటి పథకాలను టిడిపి పార్టీ ప్రవేశపెట్టిందని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు టిడిపిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తెల్లప్రోలు రమేష్ బాబు చేవూరి వాసు రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు గారి పత్తి వెంకటరావు మండల మహిళా టిడిపి అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ ధూపాటి ఏసోబు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నె బోయిన గురు యాదవ్ వసంత వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ షర్మిల అద్దంకి రాక

అద్దంకి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సోమవారం సాయంత్రం అద్దంకిలో పర్యటించనున్నట్లు ఆ



పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి అడుసుమల్లి కిషోర్ బాబు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం కొరిసపాడు మండలం మేదరమెట్ల వద్దకు ఎదురేగి స్వాగతం పలుకుతామన్నారు. అక్కడ నుంచి ప్రదర్శనగా అద్దంకి పట్టణంలోకి ప్రవేశించడం జరుగుతుందని పాత బస్టాండ్ సెంటర్ వద్ద సభా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, బాపట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంజిబాబు తదితరులు హాజరవుతారని అన్నారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని రకాల అనుమతులు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. యువనేత సినీ నిర్మాత దూళిపాళ్ల కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఇటీవల ఒంగోలులో తొలి పాటను ఆవిష్కరించడం జరిగిందని ఆ పాట విజయవంతంగా ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ఈ నేపథ్యంలో రెండో పాటను తయారు చేయడం జరిగిందని దాన్ని సోమవారం అద్దంకి పర్యటనకు రానున్న వైఎస్ షర్మిల తో ఆవిష్కరణ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో పిసిసి నాయకులు కోరే సురేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**- సీఐ డి.వెంకటేశ్వరరావు**

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఎలక్షన్ పై అవగాహన సదస్సు హనుమంతుని పాడు ఎస్సై పులి శివ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కనిగిరి సీఐ డి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకోవాలని ఎన్నికల కోడు ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేసామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొట్టాలపల్లిలో టిడిపి ఎన్నికల ప్రచారం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలోని కొట్టాల పల్లి గ్రామంలో ప్రతి గడప గడపకి తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలుఇక్కడ ఉగ్ర చేసే అభివృద్ధి గురించి ప్రజలకు వివరంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండూ విజయ భాస్కర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి కొండూ శ్రీనివాసులు రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి పెద్దిరెడ్డి, మరపగుంట్ల మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు ఎక్కంటి మాలకొండా రెడ్డి, కేలం చంద్ర శేఖర్ రెడ్డి, కొండూ వెంకటేశ్వర్లు, మాల్యాద్రి రెడ్డిభూమిరెడ్డి, క్రిష్టయ్య, కొండూ రమణయ్య, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాత మాగులూరు లో 20 కుటుంబాలు వైసీపీలో చేరిక

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని పాతమాగులూరు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీలో చేరాయి అద్దంకి వైసిపి ఇంచార్జహనిమిరెడ్డి సోదరులు కైపు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మాజీ సర్పంచ్ గడ్డం వెంకట్ రెడ్డి కుమారుడు నర్సిరెడ్డి కారసాని కోటిరెడ్డి ఇష్టానికి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**మక్కిన వారి పాలెం లో 20 మంది వాలంటీర్ల రాజీనామా**

మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన 20 మంది వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లుకైపు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలియజేస్తూ వారి పదవులకు రాజీనామా చేశారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న గీత-సుధారాణి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు సతీమణి గీత మరియు సోదరి గోరంట్ల సుధారాణీలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. స్థానిక 7వ వార్డులో ఆదివారం కరణం గీత, గోరంట్ల సుధారాణీలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత, సుధారాణీలు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌బాబును, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్ ను, మళ్ళీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో యాతం జ్యోతి, సునీల్, క్రాంతి, గొర్రెముచ్చు రాజేష్, మల్లెల లలితా రాజ శేఖర్, అమర్తపూడి రమాదేవి, వాసిమల్ల బ్రదర్సు, చర్చీ ఫాదర్సు తదితరులున్నారు.



## కరణం వెంకటేష్‌కు భారీగా జనాధరణ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబుకు రోజు రోజుకు జనాధరణ పెరుగుతూనే ఉంది. స్థానిక విఠల్‌నగర్‌కు చెందిన తెలుగు బాప్టిస్ట్ సంఘ సభ్యులు వైసీపీ కార్యాలయంలో ఆదివారం కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబును కర్ర సతీష్ ఆధ్వర్యంలో తెలుగు బాప్టిస్ట్ సంఘ సభ్యులు కలుసుకుని తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో డొక్కా జాషువా, మంచికల పాటి సల్మాన్, ఒంగోలు ఆనంద్, జలదంకి ఆనంద్, తాటిపర్తి శ్యామ్, డొక్కా చార్లెస్, బెల్లంకొండ శ్యాం, పాలేటి భూపతి, రాజా, శ్రీను, తాటిపర్తి సునీల్, కావూరి శ్రీనివాస్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు తదితరులున్నారు.



## ఆర్‌డబ్ల్యుయస్ అధికారి కృషితో నీటిసమస్య పరిష్కారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ రమేష్ కృషితో సిఎస్ పురం పట్టణం పాములవారి కాలనీలో నీటి సమస్య పరిష్కారమైంది. స్థానిక పాములవారి కాలనీలో ఏర్పడిన నీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించగా సమస్య పరిష్కారం కోసం పాములవారి కాలనీ వాసులు అనేక సార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రమేష్ ప్రత్యేక దృష్టి పెట్టి జలజీవన్ మిషన్ పథకం కింద ఆగిన పనులను పూర్తి చేయించి ఇంటింటికి ఏర్పాటుచేసిన నీటి కుళాయిల ద్వారా సరఫరా అయ్యేలా చేసి సమస్యను పరిష్కరించారు. తమ ఇబ్బందులను గుర్తించి నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉపాధ్యాయవృత్తికి నాగభూషణాచారి ఆదర్శం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయవృత్తిలో అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి కృషిచేసి విద్యార్థులను మంచిపౌరులుగా తీర్చిదిద్దిన నాగభూషణాచారి ఉపాధ్యాయవృత్తికి ఆదర్శంగా నిలిచారని పలువురు అన్నారు. మేనెలలో పదవీ విరమణ చేయనున్న గణేషునిపల్లి ప్రధానోపాధ్యాయులు నాగభూషణాచారి ఉద్యోగ విరమణ సన్మానసభ పి.మాల కొండయ్య అధ్య క్షతన ఆదివారం స్థానిక పాఠ శాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు మాట్లాడుతూ ప్రతిఉద్యోగస్థుడికి ఉద్యోగ విరమణ సహజమని ఉపాధ్యాయునిగా నాగభూషణాచారి ఉద్యోగజీవితంలో చక్కగా పనిచేశారని నాగాభూషణాచారి విద్యాభివృద్ధికి కృషి చేసి విద్యార్థుల అభిమానాన్ని పనిచేసిన పాఠశాలల గ్రామస్థుల అభినందనలు అందుకున్నట్లు ఉద్యోగవిరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మేకలబాలు, సర్పంచులు బత్తుల కృష్ణకుమారి రమణయ్య, ఎంపిటిసిలు జి.తిరుపాలు, మితికాల పి.గురవయ్య, ఏపిటిఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోటశ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ఖాదరున్నీసాబేగం, ఉపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, కమ్మనేతి వెంకటేశ్వర్లు, జెయస్ ఆనందబాబు, జి.రామకృష్ణ, కె.చెన్నయ్య, బత్తుల రవీంద్ర, అహ్మద్, ఖాదర్ వలీ, మచ్చ ప్రసాద్, ఎలికా శ్రీను, ఇండ్ల ప్రసాద్, హజరత్ రెడ్డి, రామమోహన్, షరీఫ్, చాంద్ బాషా, సుబ్బయ్య, రమేష్, పలువురు ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.



## డ్రిప్ బోరుకు మరమ్మత్తులు

**- సర్పంచ్ సురేష్ బాబు**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వేసవకాలంలో వెలిగండ్ల ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఉన్న డ్రిప్పు బోర్ చెడిపోవటంతో అమ్మన బజారులో ఉన్న ప్రజలు సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ హుటాహుటిన మెకానిక్ పిలిపించి మరమ్మత్తులు చేయించి ప్రజలను అవసరాలను తీర్చేందుకు వెంటనే పని పూర్తి చేయించారు. ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# తెదేపాకి మద్దతు పలికిన చాకిచర్ల ఎస్టీ కాలనీ





కందుకూరు, మేజర్‌న్యూస్: ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయ తీలోని ఎస్టీ కాలనీ (పడమర సంఘం) మొత్తం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచింది. ఈసారి ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వాలని కాలనీవాసులందరూ తీర్మానిం చుకున్నారు. ఆదివారం కందు కూరులోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య సమక్షంలో వారు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలోచేరిన వారిలో మానికల వెంకయ్య, రవి, రమేష్, రఘురామయ్య, వెంకటేశ్వర్లు, పెదసుబ్బారావు, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, అనిల్, సురేష్, మాల్యాద్రి, సింహాద్రి, మురళి, నరేంద్ర, హరిబాబు, తిరుమల, సుబ్బమ్మ, తలపల కృష్ణ, కొమరగిరి హరిబాబు, సుబ్బరాయుడు, కల్లూరి శ్రీను, చేవూరి సుబ్బారావు, ఏడుంబాకుల కృష్ణ, ఇందుకూరి నాగరాజు, ఎల్లంపల్లి వంశీ, పామూరి విజయ్, ఎంపులూరి హరిబాబు, కత్తి పుష్పమ్మ, నెల్లూరి సరోజనమ్మ, ఇండ్ల తిరుమల, బాపట్ల దత్తాత్రేయ, చిలకపాటి శ్రీను, పాములపాటి శ్రీనివాసులు పార్టీలో చేరారు.

**సుబ్బరాయుడు సత్రం నుంచి....**

టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు ఇస్తూ సుబ్బరాయుడు సత్రంకుచెందిన తాటి అభిజిత్, గుత్తా బాలకోటేశ్వరరావు, మలిశెట్టి బాలకోటయ్య, నిమ్మల సుధాకర్, చొక్కరాతి బాలకృష్ణ, సాయి, పాములపాటి వెంకటేశ్వర్లు మునగపాటి నాని, బావన సుబ్బారావు, కొప్పోలు రమణయ్య పార్టీలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నాయకులు ఎందేటి శ్రీను, చాతల భాస్కర్, సుదర్శి సాంబయ్య, పరమాల వెంకటేశ్వర్లు, రామకృష్ణయ్య ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. కార్యక్రమంలో రవి, సుబ్బారావు, మిరియం భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బి-ఫారం పొందిన ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య మాజి సీఎం నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బి-ఫారం అందుకున్నాడు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని కేతనకొండ గ్రామంలోని శ్రీఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని తమ ఇష్టదైవమైన వెల్లమ్మ సమేత గంగాభవాని దేవి ఆలయాన్ని ఎంఎం కొండయ్య ఆదివారం సందర్శిం చుకున్నాడు. ఈ సందర్భంగా



అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, భి-ఫారం అమ్మవారి పాదాల వద్ద ఉంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల పూజల్లో కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో అంకాలమ్మ, పోలేరమ్మ గ్రామదేవతల ఉత్సవాల సందర్భంగా ఆదివారం



జరిగిన పొంగళ్ళు మొక్కుబడుల కార్యక్రమంలో భాగంగా జరిగిన పూజా కార్యక్రమంలో కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు రాణి దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలుచేసి నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు కదిరి బాబురావు కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు, కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారథి, కదిరి రమణయ్య కుటుంబ సభ్యులు, కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రెష్మా,రిజ్వానల ఓణీల మహోత్సవ కార్యక్రమం

పొదిలి,మేజర్‌న్యూస్: ఆకుమల్ల సుబ్రమణ్యం,షాకీరాల కుమార్తెలు



రేష్మా,రిజ్వానాల ఓణీల మహోత్సవ కార్యక్రమం ఆదివారం బ్యాంక్‌కాలనీలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో షేక్ షావలి,ఖాశింబి,షేక్ రసల్,ముల్లా బడే,కిలారి సుబ్బారావు,షేక్ హబీబుల్లా,షేక్ మీర్‌అహ్మద్,పింగలి భానుచందర్, కోవూరి శ్రీనివాసులు,యర్మారెడ్డి రాజశేఖరరెడ్డి,చెన్నయ్య తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## శ్యామల వారి పెళ్లి వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డెంవారి పల్లి గ్రామంలో శ్యామల శ్రీనివాసులు రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్న కనిగిరి



నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నరసారెడ్డి పాల్గొని పెళ్లి కుమారుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, సానికొమ్మ బ్రహ్మారెడ్డి, ముక్కు నాగేశ్వరరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతి రెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో సరికొత్త వెలుగులు

మద్రిపూడి,మేజర్ న్యూస్ : టిడిపి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు రానున్న రోజుల్లో పేదల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతాయని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం మండలంలోని కూచిపూడి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన డోల బాల వీరాంజనేయ స్వామికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క





అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కార్యక్రమం లో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు చేరెడ్డి నర్సారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త రేగుల వీరనారాయణ, మాజీ జెడ్పిటిసి తుళ్లూరి నరసింహారావు, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి వెంకట్ రెడ్డి, చిలకల కొండారెడ్డి, గౌరీ శంకర్ శర్మ, భూమిరెడ్డి గురువారెడ్డి ,కర్నాటి రమణారెడ్డి, అంకమ్మరావు, గడ్డం కొండలరావు ,చిరుపల్లి నరసింహ ,మంద వినోద్, కొనిదన మోహనరావు , బూదాల యేసుదాసు ,ఈదుమూడి గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## అన్నా గెలుపు మార్కాపురం అభివృద్ధికి మలుపు

**- అన్నా కోడలు అన్నా అనూష,కుమార్తె సౌజన్య**



పొదిలి,మేజర్‌న్యూస్:అన్నా రాంబాబు గెలుపు మార్కాపురం అభివృద్ధికి మలుపని అన్నా రాంబాబు కోడలు, అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా,అన్నా కుమార్తె సౌజన్యలు అన్నారు.మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ ఆదివారం పట్టణంలోని ఎన్జీవోకాలని,పుల్లారేపేట,నవాబ్‌మిట్టలలో అన్నా అనూష,సౌజన్యలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వారు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు ఎధావిదిగా కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోమారు అధికారంలోకి రావాలన్నారు.ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,తాతా లక్ష్మి సింధూరి,తాతా హరిత,తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ,దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి,దేవిరెడ్డి రమాంజనేయులు,వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ,ఎం శ్రావణి,పుష్ప,ఉడుముల రమణమ్మ,పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు గొట్టిపాటి లక్ష్మీ నామినేషన్‌కి టిడిపి శ్రేణులు భారీగా తరలి రావాలి

**- ఇంఛార్జి గుమ్మడి సాయి, పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి**

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ భవన్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో తాళ్లూరు మండల పార్టీ ఇంచార్జ్ గుమ్మడి సాయి పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సందర్భంగా పార్టీ ఇంచార్జ్ గుమ్మడి సాయి, పార్టీ అధ్యక్షుడు బి.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు భారీగా దర్శి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి రావాలి అని తెలిపారు.

## నేడు చీమకుర్తిలో 'షర్మిళ' రోడ్డుషోను విజయవంతం చేయండి

**- విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిళ సోమవారం సాయంత్రం గం 3.30 లకు చీమకుర్తి పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుషోలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారని, కావున ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, ఇండియ కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజ్,



మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ మే 13వ తేది జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి కుమార్తె ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిళా రెడ్డి సోమవారం చీమకుర్తిలో రోడ్డుషోలో పాల్గొంటారని, దేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ అట్లాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి వైఎస్సార్ పార్టీ ఏ విధంగా ప్రజలను మోసం చేశారు. ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేశారో వై.యస్.షర్మిళా రెడ్డి రోడ్డుషోలో ప్రజలకు వివరించి చైతన్య పరచి రానున్న ఎన్నికల్లో హస్తము గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరనున్నారు. విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్య పాలపర్తి డేవిడ్‌రాజ్, కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తుమ్మల సుబ్బారావు, చీమకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు వేపూరి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# టిడిపిలోకి పెరిగిన వలసలు



**49, 2, 38 డివిజన్‌లో వైసిపిని వీడిన నేతలు, కార్యకర్తలు**

**కూటమి అభ్యర్ధి దామచర్ల సమక్షంలో పార్టీ తీర్ధం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు దేశం పార్టీలోకి వలసలు పెరిగాయి. ప్రతీ డివిజన్‌లో వైసిపి శ్రేణులు టిడిపిలోకి వస్తున్నారు. వారికి ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలుకున్నారు.

**49, 2వ డివిజన్లో....**

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు 49వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు మేకల పూర్ణ,దావులపల్లి నాగరాజు, సురేంద్రలు 2వ డివిజన్ బిలాల్ నగర్‌కు చెందిన వైసీపీ నాయకులు షేక్ జమీర్ ఖాన్, షేక్ కరీముల్లా, మహేష్‌లు టిడిపిలోకి చేరారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్, ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు. వారితో పాటు 25 మంది వైసిపి నేతలకు పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**38వ డివిజన్‌లో....**

ఒంగోలు నగరంలోని 38వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు జిల్లెళ్ల మూడి లక్ష్మినారాయణ, సాయన అంజయ్య, శెన్నంశెట్టి రాంబాబులు టిడిపిలోకి వచ్చారు. వారితో కుటుంబ సభ్యులు 50 మంది కూటమి అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు అసెంబ్లీ అభ్యర్ధి బీఎన్ విజయ కుమార్ సమక్షంలో పార్టీ తీర్ధం తీసుకున్నారు. పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెజార్టీపై దృష్టి పెట్టండి:చంద్రబాబునాయుడు

**ఉమ్మడి ప్రకాశంలోని 12 మంది అభ్యర్థులకు బీ ఫామ్స్ అందజేసిన నారా చంద్రబాబునాయుడు**

**బీ ఫామ్స్ అందుకున్న ఒంగోలు, నెల్లూరు, బాపట్ల ఎంపి అభ్యర్థులు**

**ఎక్కడ అవకాశం ఇవ్వకండి టిడిపి ప్రభుత్వంలో జరిగే సంక్షేమం, అభివృద్దిని ప్రజలకు తెలపండి**

**అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలి**

**అభ్యర్థులకు టిడిపిజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దిశా నిర్ధేశం**





(సూర్యప్రతినిధి,ఒంగోలు): ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 నియోజకవర్గాలలో పోటీచేస్తున్న టిడిపి అభ్యర్థులకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు ఉండవల్లిలో జరిగిన కార్యక్రమలో బి ఫామ్‌లు అందజేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమం లో ఉమ్మడి ప్రకాశంజిల్లాలోని ఎమ్మెల్యే అభ్యర్థులు, ఒంగోలు, నెల్లూరు, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థులకు బీ ఫామ్‌లు అందజేయడం జరిగింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాతో సంబంధంఉన్న ఒంగోలు, నెల్లూరు, బాపట్ల పార్లమెంట్ పరిధిలో కూటమి అభ్యర్థులుగా ఉన్న వీరిలో కొందరు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులను మార్చుతారని దుష ప్రచారం చేయడం ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు బీ ఫామ్‌లు అందజేయడంతో దుష్ ప్రచారానికి తెరపడిపోయింది. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల్లో ఉన్న నాయకులను చంద్రబాబు నాయుడు అభ్యర్థులకుగా ఎంపిక చేశారు. అనంతరం వారికే బీ ఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా అవకాశం ఇవ్వకుండా మెజార్టీ దిశగా గెలుపు ఉండేటట్లు అభ్యర్థులు చూసుకోవాలని అందుకు తగిన విధంగా ప్రజల్లోకి వెళ్లి టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే చేపట్టబోయే సంక్షేమం, సూపర్ 6 పథకాలు, అభివృద్దిపై ప్రజలకు తెలియ జేయాలని సూచించారు. చంద్రబాబునాయుడునుంచి బీ ఫామ్స్ అందుకున్న వారిలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బాపట్ల ఎంపి అభ్యర్థి తేనేటి కృష్ణప్రసాద్ తోపాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన అద్దంకి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటిరవికుమార్, పర్చూరు అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్, కొండపి అభ్యర్థి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, కనిగిరి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వ రరావు,గిద్దలూరుఅభ్యర్థి ముత్తముల అశోక్‌రెడ్డి, మార్కా పురం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, సంత నూతలపాడు అభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్, యర్ర గొండపాలెం అభ్యర్థి ఎరిక్షన్ బాబు చంద్రబాబు చేతుల మీదుగా బీ ఫామ్స్ అందుకున్నారు. అలాగే బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి వేగెశన నరేంద్రవర్మ, రేపల్లె అభ్యర్థి అనగాని సత్యప్రసాద్, వేమూరు అభ్యర్థి నక్కా ఆనం దబాబులు బీఫామ్స్ అందుకున్న వారిలో ఉన్నారు.

